VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

విశాలాంధ్ర

* 4 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 2 3

'విశాలాంధ్ర' పత్రిక

చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం ...	28 00 ...	30 00
ఆరు మాసాలు ...	14 00 ...	15 00
మూడు మాసాలు ...	7 00 ...	7 75
ఒక మాసం ...	2 40 ...	2 60

సంపుటి 11 | విజయవాడ • 28 మార్చి 1962 • బుధవారం | సంచిక 350

గుణము లక్షణాదులు సుపయోగించు పాడుపు
సాధారణము పాకెట్టు తీపు ఉమ్ము
సంజీవ గూడు పంథపాడు
సమ్మతమైన ఆయుర్వేద ఔషధములు
ఆల్‌మంట్ నరముల బలవృద్ధి టానిక్
ఉజాలా ఆరోగ్యమును వృద్ధిపరచును
బంగారమలక తైలము
మా స్టాకిస్టులుగా వుండుట మీ కిష్టమేనా

అతి నగ్నరూపంలో కాంగ్రెసుపార్టీ అధికార దుర్వినియోగం

ఎన్నికల్లో జరిగిన ఉదంతాలపై కమ్యూనిస్టుసభ్యుడు శ్రీవంకా సత్యనారాయణ వివరణ

"పరిపాలనా వ్యయంపై శ్రద్ధ వ్యవసాయాభివృద్ధిపై లేదేమి?"

ప్రదేశ్ శాసనసభలో బడ్జెట్‌పై రెండవ నాటి చర్చలో శ్రీ కొరటాల ప్రశ్న

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 27

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టమైంది గనుక హెచ్చుపన్నులు వేసే విధానాన్ని అనుసరించాలని ఆర్థికమంత్రి చెప్పడం శోచనీయమని బడ్జెట్‌పై రెండవనాటి శాసనసభ చర్చలో పాల్గొన్న శ్రీ కొరటాల సత్యనారాయణ (కమ్యూ) విమర్శించారు.

గ్రామీణ ప్రజానీకంలో వ్యవసాయ కార్మికులు అత్యధిక భాగంగా వుండడమేగాక ఆహారోత్పత్తిలో వారి పంటుకూలి అత్యధికమనీ, కాగా, వ్యవసాయ కార్మిక దర్యాప్తు సంఘ నివేదిక ప్రకారం పరిశీలిస్తే చుక్కలంటే ధరల పుణ్యమా అని వారి వేతనాలు, జీవన ప్రమాణం పడిపోతున్నట్లు విదితమవుతున్నదేగదా.

ఇప్పుడు చేసే నిర్బంధ ఖర్చునుతగ్గించి పరిపాలనా వ్యయాన్ని కనీస స్థాయికి తేవడానికి ఎంత వీలున్నదో ప్రభుత్వం పరిశీలించాలని డిమాండ్ చేస్తూ శ్రీ కొరటాల ఇంకా ఇలా చెప్పారు

"గత కొలది సంవత్సరాలుగా పరిపాలనా యంత్రాన్ని విపరీతంగా పెంచివేస్తున్నారు అసలు ఇంత విపరీతపుఖర్చు అవసరమా? ఇది సమర్థతతో పాటు సరిగా నా? అని ఆశ్చర్యం కలుగుతోంది.

అంతూ పొంతూలేని ఖర్చు

"సివిల్ సెక్రటేరియట్ కోసం 1957-58లో జరిగిన వ్యయం 72 లక్షల రూపాయలు, కాగా, అది 1962 63 నాటికి 185 లక్షల రూపాయలకు అవుతూంది. తాలూకా పరిపాలనా వ్యయం కూడ కాలాలు పెరిగింది 1957-58 లో ఇది 190 లక్షల రూపాయలు. అయితే ఇప్పుడు దాన్ని 8 కోటి లక్షల రూపాయలకు పెంచారు అసలు యీ పరిపాలనా యంత్రాన్ని ఇంతగా పెంచివేయడం అవసరమా, ఉచితమా మొదట్నుంచీ పరిశీలించాలి.

"ఇలా దుబారా ఖర్చులు ఎలాతగ్గుతున్నాయో కూడ చూడడం అవసరం. మత్స్య పరిశ్రమ ఉప్పు సబ్సిడీ క్రింద 50 లక్షల రూపాయలు గతేడాది బడ్జెట్‌లో మంజూరుచేశారు అందులో 35 వేలు మాత్రమే ఖర్చుచేసి ఆ సొమ్ములో సం ఖర్చుచేసి కేవలం 25 వేల రూపాయలు మాత్రమే ఉప్పుకోసం కేటాయించారు. అలాగే సహకార శాఖలో కూడ పాతబకాయిలు బాకీలు క్రింద 17 లక్షల రూపాయలు మంజూరు చేశారు.

వ్యవసాయావసరాలు

"వ్యవసాయంలో ఎరువులు, మంచి విత్తనాలు సప్లయిచేయడం, తెగుళ్ళను నిరోధించడం ముఖ్యం ఇవి వ్యవసాయానికి మూలం ఇటీవలికాలంలో మారుమూల ప్రాంతాలలో వరిపైరుకు తెగుళ్ళు తగలడం ఒక మహమ్మారిగా తయారైంది. మామూలుగా 10-20 బస్తాల ధాన్యం పండేచోట యీ తెగుళ్ళకు గురవుతున్నందున చేతికందే పంట మూడు నాలుగు బస్తాలైనా వుంటుందా అని రైతు ఆందోళన చెందుతున్నాడు

"గత ఏడాది బడ్జెట్‌లో యీ తెగుళ్ళను నిరోధించడానికి కొంతమొత్తాన్ని కేటాయించినా దానిని వెచ్చించలేదు. ఇలా ప్రణాళికా పథకాలక్రింద 18 కోట్ల రూపాయలు కేటాయిస్తే ఇందులో సగం అయ్యే లక్షల రూపాయలు మాత్రం ఖర్చుచేశారు. దీనికి కారణమేమిటి? అసలు తెగుళ్ళే లేవనీ, ఉన్నప్పటికీ వాటిని నాశనం చేశామని ప్రభుత్వం భావిస్తున్నదా?"

రాష్ట్రానికి కేటాయించిన రసాయనిక ఎరువుల కోటా మొత్తాన్ని తెప్పించుకోడానికి ప్రభుత్వం కృషి చేయాలనీ, నిరుడు రాష్ట్రానికి మూడు లక్షల టన్నులు కేటాయిస్తే అందులో 67 వేల టన్నులు మాత్రమే విడుదల చేయడం శోచనీయమనీ శ్రీ కొరటాల అన్నారు

"గుంటూరు జిల్లాలో కోస్తా ప్రాంతంలో కూడ గాయాలు సంభవించే రీతులకు హెచ్చుగా అమ్మోనియా సప్లయి చేయాలి అక్కడ ప్రతి 25 సెంట్ల భూమికి కనీసం రెండు బస్తాల అమ్మోనియా అవసరం. కాగా ప్రస్తుతం 50 పౌన్లుమాత్రమే ఇస్తున్నారు

"మత్స్య పరిశ్రమాభివృద్ధికి కేటాయించిన మొత్తాలను అందుకు ఖర్చు చేయకపోవడం గర్హనీయం. చేపలను త్వరగా వినియోగ కేంద్రాలకు పంపడానికి రవాణా సదుపాయాలు కల్పించడం చాలా అవసరం. ప్రతి మత్స్య పారిశ్రామిక కుటుంబపు సగటు ఆదాయం ఏటా దాదాపు నాలుగైదు వందల రూపాయలు మాత్రమే వుంటుండగా వల ఒక్కంటికి రు. 150-200 లైసెన్సు రుసుం విధించడం అమానుషం కాక ఇంకేమిటి? ఇంతంటే మాయలేని భారమంటూ వుండగు ఈ లైసెన్సు రుసుం నామమాత్రంగానే వుండడం సమంజసం.

బంజర్లసమస్య

"గుంటూరుజిల్లాలో ఇంతవరకు 15 లేక 16 వేల ఎకరాల బంజరు భూమినిమాత్రమే పంచారు ఇందులో కొంపెడు ప్రాంతంలో బంజరే 8 వేల ఎకరాలుంది. బంజర్లపంపకానికి ప్రధాన ఆటంకం మేమిటంటే ఇటీవల ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు, ఈ జీవో. ప్రకారం కృష్ణాబ్యారేజీక్రింద బంజర్ల పంపకంపై నిషేధం వచ్చింది, వాటిని వేలం వేయాలంటున్నారు" అని శ్రీ కొరటాల నిరసన ప్రకటించారు.

రామచంద్రపురం మున్సిపల్ కమీషనర్ అరెస్టు

లంచం పుచ్చుకొంటున్న సమయంలో

రామచంద్రపురం, మార్చి 27

గోదావరి జిల్లా రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ శ్రీ బలపతిరావు నేడు ఉదయం ఒక కాంట్రాక్టరునుండి లంచం పుచ్చుకొంటున్న సమయంలో ఆయన ఇంటిపై విశాఖపట్నం అవినీతి నిరోధక పోలీసు సూపరింటెండెంటు శ్రీ బి. పుల్లయ్య దాడిచేసి కమిషనరును అరెస్టు చేశారు.

శ్రీ బలపతిరావును కోర్టులో హాజరు పరచగా కోర్టువారు జామీను పైన ఆయన్ను విడుదలచేశారు. ఆయన లంచంగా పుచ్చుకొన్న మొత్తాన్ని పోలీసు అధికారి కోర్టువారి స్వాధీనం చేశారని తెలుస్తున్నది. (యి.పి.)

సహజవాయు కమిషన్ ఉద్యోగుల 'నిరసన దినం'

సూరత్, మార్చి 26

అంకలేశ్వర్ వద్ద సూరత్ సహజ వాయువు కమిషన్‌కు చెందిన 800 మంది ఉద్యోగులు కోర్కెలను కమిషనర్ అధికారులు నెరవేర్చనందువల్ల ఉద్యోగులు నేడు 'నిరసన దినం' జరిపారు

నాటోరాజ్యాలకు తూట్లు జర్మనీ ప్రతిపాదన

దౌత్యసంబంధాలకై

మాస్కో, మార్చి 26

దౌత్యసంబంధాలు ఏర్పాటుచేసుకొందామంటూ ఉత్తర అట్లాంటిక్ పైనికి కూటమి రాజ్యాలకు తూర్పు జర్మనీ కేడో ప్రతిపాదనను పంపింది.

ప్రతిపాదనను పోలిషుట్ రాయబార కార్యాలయాలు ఆయా దేశాల ప్రభుత్వాలకు అందించాయి.

విస్తృత మంత్రివరమే సమర్థవంతంగా పనిచేస్తుంది — శ్రీదాసన్

ఫ్రెంచి ప్రజలకు డిగోల్ విజ్ఞప్తి

ఆల్జీరియా యుద్ధ విరమణ ఒప్పందాన్ని బలపరచవలసిందిగా

పారిస్, మార్చి 26

ఆల్జీరియా యుద్ధవిరమణ ఒప్పందంపట విశ్వాసం ప్రకటించవలసిందిగా ఫ్రెంచి ప్రజలను అధ్యక్షుడు జనరల్ డిగోల్ నేడు అభ్యర్థించారు.

రేడియో టెలివిజన్ ప్రసంగంలో ఏప్రిల్ 8 వ తేదీన జరిగిన ఒప్పందం పై ఫ్రాన్సులో జరుగుతున్న ఆమోదాన్ని సేకరణలో ఒప్పందాని కనుకూలంగా ఓటు వేయవలసిందిగా ఫ్రెంచి ప్రజలకు డిగోల్ విజ్ఞప్తి చేశారు.

విద్రోహ శక్తులు త్వరలో తుడిచిపెట్టుకు పోతాయనీ, అతిత్వరలో ఆల్జీరియాలోని ఫ్రెంచి పోలీసులు ఫ్రెంచి-ఆల్జీరియా సహకార పద్ధతిని బలపరుస్తారని డిగోల్ చెప్పారు

కమ్యూనిస్టుల ప్రచారానికి మోసపోవద్దంటూ కార్మికులకు డిగోల్ హితబోధ చేశారు.

"ఆల్జీరియా సమస్య చాలా ముఖ్యమైంది. అందుకే ఓటింగుకు పెట్టాను యుద్ధవిరమణ ఒప్పందాలకు సంతోషించినట్టుగానే మంచి మనిషి ప్రపంచంలోఉండడు" అని డిగోల్ అన్నారు

పోలిషుట్ యూనియన్‌ను మన స్నేహితుగా పేర్కొన్న అది "నియంతృత్వ సామ్రాజ్యవాద దేశం" అని డిగోల్ చిత్రించారు. ఇప్పటికి 14 రాజ్యాలను ఆ సామ్రాజ్యవాద దేశం కబళించిందనీ, ఇంకా తక్కినవాటినికూడా కబళిం

అంటున్నదని ఆరోపించారు

ఆల్జీరియా తిరుగుబాటు ప్రభుత్వాన్ని పోలిషుట్ యూనియన్ గుర్తించిందన్న భయంతో డిగోల్ సోవియట్ యూనియన్‌ను నిందించారు.

ఆంధ్రకు ప్రత్యేకంగా మెడికల్ స్టోర్సు

శాసన మండలిలో శ్రీమతి మానికొండ సూర్యావతి డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 26

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా ఒక మెడికల్ స్టోర్సు ఏర్పరచాలనీ ఇందుకోసం మద్రాసుపై ఆధారపడవలసిన రావడంవలన మన రాష్ట్ర ఆస్పత్రులు చాలా అవస్థలకు గురవుతున్నాయనీ శాసనమండలిలో బడ్జెట్ ప్రతిపాదనలపై ప్రసంగిస్తూ శ్రీమతి మానికొండ సూర్యావతి చెప్పారు.

శ్రీమతి సూర్యావతి ఇంకా ఇలా తెలిపారు. అన్నారు.

"మందులులేని ఆస్పత్రులు మన రాష్ట్రంలో చాలా వున్నాయి మద్రాసులో వున్న స్టోరునుండి మందులు తెచ్చుకోవడానికి సాధారణంగా ఆరేడు నెలలు పడుతుంది. చివరకు విజయవాడలోని పక్షు

వైద్య చికిత్సాలయంలో కూడా మందులు కరువుగా ఉన్నాయి. వీనవల్లి బ్లాకులోని పశువైద్య చికిత్సాలయం ఆరునెలలనాటి మందులతో సంవత్సరాలనా ఇంతవరకు ఏమీరాలేదు.

"ఏకోపాధ్యాయ పాఠశాలలంటూ పెట్టారుగాని అవంతా వట్టా అని అక్షరాలు దిద్దుతూ తిరిగి గోణుకుపోయిలీ చేయాలంటే కొవ్వూరు నియోజకవర్గంలోని తన కులస్థులందరికీ పెన్ ఉపాధ్యాయుడు తన పలుకుబడి ఉపయోగించి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు చేయించాలని అన్నారు ఈ విధంగా ఎన్నికలలో విజయం సాధించడానికి అధికారాన్ని యథేచ్ఛగా వాడుకున్నారు

ఎరువుల పంపకం జిల్లా పరిషత్తు చేతుల్లో ఉంచటంలో అగ్రికూడా ఎన్నికలలో ఓట్లు సంపాదనకు ఒక

వర్గంలోని తన కులస్థులందరికీ ఆ ఉపాధ్యాయుడు తన పలుకుబడి ఉపయోగించి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు చేయించాలని అన్నారు ఈ విధంగా ఎన్నికలలో విజయం సాధించడానికి అధికారాన్ని యథేచ్ఛగా వాడుకున్నారు

ఎరువుల పంపకం జిల్లా పరిషత్తు చేతుల్లో ఉంచటంలో అగ్రికూడా ఎన్నికలలో ఓట్లు సంపాదనకు ఒక

ఇందుపై తగుచర్య తీసుకున్నప్పుడే ముఖ్యమంత్రి హామీలకు అర్థముంటుందని వెల్లడి

కాంగ్రెసు మంత్రుల అక్రమార్జనలపై విచారణజరపాలని డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్ మార్చి 27

కాంగ్రెసుపార్టీ అధికార దుర్వినియోగం, ఆశ్రిత పక్షపాతం ప్రభుత్వ యంత్రాంగంలో జోక్యం ఎన్నికల సమయంలో పశ్చిమ గోదావరిజిల్లాలో అతి నగ్నంగా బైటపడాయనీ, నిష్కల్మష పరిపాలనను నెలకొల్పుతామని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి యిచ్చిన హామీకి ఏమైనా అర్థం ఉండాలంటే ముందు అక్కడ పేరుకొన్న కలుషిత పరిస్థితిని కాళనం చేయాలనీ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వంకా సత్యనారాయణ నేడు శాసనసభలో బడ్జెట్ పై ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ తన ప్రసంగంలో ఇంకా ఇలా తెలియజేశారు:

"పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షుడు చేసిన అధికార దుర్వినియోగం అంతులేకుండా పోయింది. జిల్లా పరిపాలనలో కాంగ్రెస్ పార్టీ జోక్యం అతినగ్న రూపం ధరించింది ఎన్నికల సమయంలో జిల్లాపరిషత్తు అధ్యక్షుడు ఉపాధ్యాయులను, ఇతర ఉద్యోగులను యిష్టంవచ్చినట్లు, తన ఎన్నికల ప్రయోజనాలకు అనుకూలంగా బదిలీలు చేసిన ఉదాహరణలు అనేకం ఉన్నాయి.

తిణుకు హెచ్చార్లు హెడ్మాస్టరును తాను వోటీ చేస్తున్న కొవ్వూరు నియోజకవర్గానికి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు బదిలీ చేశాడు. తిరిగి గోణుకుపోయిలీ చేయాలంటే కొవ్వూరు నియోజకవర్గంలోని తన కులస్థులందరికీ ఆ ఉపాధ్యాయుడు తన పలుకుబడి ఉపయోగించి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు చేయించాలని అన్నారు ఈ విధంగా ఎన్నికలలో విజయం సాధించడానికి అధికారాన్ని యథేచ్ఛగా వాడుకున్నారు

ఎరువుల పంపకం జిల్లా పరిషత్తు చేతుల్లో ఉంచటంలో అగ్రికూడా ఎన్నికలలో ఓట్లు సంపాదనకు ఒక

ప్రధాన సాధనం చేశారు. కనీసం నూటికి 10 వంతుల మేరకు ఎరువుల జిల్లా అభివృద్ధి అధ్యక్షులకి ఓట్లు సంపాదించి పెట్టడానికి వినియోగించబడినాయి.

జిల్లా పరిషత్తు అధ్యక్షుని కొడుకు ఎరువుల ఫ్యాక్టరీ

పశ్చిమగోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షుని కుమారునికి ఎరువుల మిశ్రమ ఫ్యాక్టరీఉంది అయితే ఇందులో ఎప్పుడైనా ఏవైనా మిశ్రమాలు తయ్యారయ్యాయోలేవో తెలియదు కానిఎరువుల మిశ్రమానికి వినియోగించే అమ్మోనియా బస్తాలు వేలకొలది మాత్రం ఓట్లను లోబరచుకోడానికి వినియోగించబడినాయి.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు కామినేనమ్ పద్ధతి మీద అనేక లక్షల విలువగల కాంట్రాక్టులను అనేకమందికి యిచ్చారు ఎన్నికలలో తమపార్టీకి వారిని వాడుకొనడానికి ఈ విధంగా జేశారు

అన్నిటికంటె అతిముఖ్యమైన అధికార దుర్వినియోగం బాలట్ బ్యాలెట్ పత్రాల విషయంలో జరిగింది పరిషత్తు క్రింద ఉన్న ఉపాధ్యాయుల వారివారి పోస్టల్ బ్యాలెట్ పత్రాలను తన యింటికి తీసుకొనివచ్చి సమర్పించడం కలసిందిగా జిల్లా పరిషత్తు అధ్యక్షుడు హుకుమ్ జారీ చేశాడు ఇది ఓటు స్వేచ్ఛను కొల్లగొట్టడం కాక పోతే మరేమిటి? ఈ పోస్టల్ బ్యాలెట్ పత్రాలలో వచ్చిన కొజారిటీతో శాసనసభ నెగ్గినవిషయం జ్ఞప్తి యుంటుంది. ప్రజాస్వామ్యమంటే ఇదేనా అని నేను అడుగుతున్నాను.

జిల్లా పరిషత్తు అధ్యక్షుని సోదరుడు తాడేపల్లిగూడెం బ్లాక్ అధ్యక్షుడుగా (మిగతా 6 వ పేజీలో)

కొత్తరాజ్యాంగాన్ని నిరసిస్తూ ఢాకా విద్యార్థుల తీర్మానం

సమ్మె చేసి ఊరేగింపు జరుపబోగా పోలీసుల అడ్డగింపు

ఢాకా, మార్చి 26

పాకిస్తాన్ కొత్తరాజ్యాంగాన్ని వ్యతిరేకించుతూ, దేశంలో సంపూర్ణ ప్రజాస్వామిక హక్కులను కోరుతూ ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థులు 300 మంది నేడు తరగతులకు హాజరు కాకుండా సమ్మెచేశారు.

విద్యార్థులు సభ జరిపి కొత్త రాజ్యాంగాన్ని నిరసించుతూ తీర్మానం చేశారు. జైళ్ళలో నిర్బంధించబడిన రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. వాక్, సభ, పత్రికా స్వాతంత్ర్యాలు సంపూర్ణంగా ఇవ్వాలని అర్థనం కోరింది.

ఢాకా విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ డాక్టర్ ముహమ్మద్ హుస్సేన్ రాజీనామా నివ్వాలని వారు కోరారు

ఆ తర్వాత విశ్వవిద్యాలయం నుండి ఊరేగింపుగా నినాదాలిస్తూంటూ బయలుదేరారు అప్పుడు పోలీసులు వారిని అడ్డగించి ఊరేగింపుగా బయటకు రానీయకుండా చేశారు పోలీసులు విశ్వవిద్యాలయ ఆవరణలో ప్రవేశించి 12 మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

సాయంత్రం ఢాకాలో పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నది.

లోక్‌సభ

న్యూఢిల్లీ, మార్చి 26

ప్రస్తుత లోక్‌సభ మార్చి 31 వ తేదీతో రద్దవుతుంది. ఇది తన 4 దవుతు కాలంలో మొత్తం మూడువందల శాసనాలను చేసింది. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలన్నింటికి చెందినవి ఆ శాసనాలు.

వర్తనియా పొగాకు విదేశ పరకు, సర్వదా భారతదేశంలోకి దిగుమతి చేయబడుతున్నది అని పొరపాటుగా నమ్మకం. వర్తనియా దిగుమతి చేయబడుతున్న పొగాకు కాదు అసలు పొగాకు వ్యాపారమున్న తీరోద్ధ ప్రతిమున్న గంపోల్ల వంటివారే చేసే రకపు పొగాకు, విదేశ పిగరెట్ పిన్నాకం వల్ల భారతీయ వర్తనియా పొగాకు అపారంగా ఎగుమతి చేయబడుతుంది అని ఇట్టి భారతదేశం అభ్యర్థన రకమైన తండింపు చిన్నదని అనిపించుకున్నది

భోగకు గాధ...!

కొంచెం-57
భారతదేశమందు
ఇట్టి పరిశ్రమల్లో
గొప్ప జాతీయ సంస్థ

పనామా
మంచి సిగరెట్—
బివరిదమ్మువరకూ మందిది

విశాలాంధ్ర

యుక్తివాదం

ఎన్నికలలో కాంగ్రెసువాదులు దౌర్జన్యాలు చేశారని కమ్యూనిస్టులు,కమ్యూనిస్టులే దౌర్జన్యాలు చేశారని కాంగ్రెసువాదులు, పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు గనక, రెండు ఆరోపణలను కొట్టివేద్దామని ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు శాసనసభలో చెప్పినమాటలు, యుక్తివాదానికి చిహ్నంగా ఉన్నవేకాని వాస్తవానికి అనుగుణంగా మాత్రం లేవు

యుక్తివాదంకంటె జీవితం విస్తృతమైనది లోతైంది

కాంగ్రెసు అధికార పార్టీగా ఎన్నికలలో పోటీచేసింది గ్రామీణ భూస్వాములు, ధనిక రైతులు, పట్టణాలలోని ధనికవర్గాలు కాంగ్రెసుపార్టికి ఏడుగడగా ఎన్నికలలో నిలిచారు. వ్యవసాయ కార్మిక,పేద, మధ్యతరగతి ప్రజానీకానికి ప్రతినిధిగా కమ్యూనిస్టు పార్టీ పోటీచేసింది.

రెండు పార్టీలకు గల ఈ పునాది, విస్మరించరానిది శతాబ్దాలుగా తమ పలుకుబడి కింద పడిఉన్న పేద ప్రజలు ఈనాడు తమకు వ్యతిరేకంగా చైతన్యవంతులౌతున్నారనే దుగ్ధతో కాంగ్రెసు బురఖా వేసుకున్న భూస్వాములు జరిపిన దౌర్జన్యాలు, ఆటవిలు ఎన్నికల ఘర్షణలు కన్నిటికీ మూలకారణం. తెలుగుదేశం వాస్తవ పరిస్థితులు తెలిసిన ప్రతి ఒక్కరికీ అవగతమయ్యే విషయమిది

ఎన్నికల వేడిలో ఏవో జరిగిన విలే అన్ని కొట్టివేద్దామన్నా వీలు లేకుండా అలాంటి దౌర్జన్యాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

నెల్లూరు సమీపంలోని పొట్టెపాలెంగ్రామంలో రెండు రోజుల క్రితం భూస్వాములు, ధనిక రైతులు వ్యవసాయ కార్మికులపైన కత్తులతో, ఈటెలతో దాడి చేసిన ఫలితంగా పెక్కుమంది గాయపడ్డారు ఎన్నికల సమయంలో ఆ గ్రామంలోని పేద ప్రజలు హెచ్చుమంది కమ్యూనిస్టుపార్టి అభ్యర్థికే వోటు వేశారనే కక్షే భూస్వాముల దాడికి కారణమని తెలుస్తోంది

ఎన్నికలైన మరుక్షణమే స్పర్థలన్నీ మరచి, సామరస్యంగా ప్రవర్తించగలగటం ఆదర్శప్రాయమనే విషయంలో సందేహంలేదు కాని దురదృష్టవశాత్తు అగ్రశ్రేణికి చెందిన కాంగ్రెసు రాజకీయ నాయకులలోనే ఆ ఔదార్యం లేనపుడు ఇక గ్రామాలలో, తమ పలుకుబడి పడిపోతున్నదనే దుగ్ధతో బాధపడుతున్న భూస్వామ్యవర్గం సంగతి చెప్పేదేముంది!

ఈ వాస్తవాలను గుర్తించి,ఇటి దౌర్జన్యాలు జరిగిన సందర్భాలలో వెంటనే కఠినచర్యలు తీసుకోవటానికి ప్రభుత్వం పూనుకోవాలి. ఉభయులూ పరస్పర ఆరోపణలు చేసుకున్నారు గనుక రెంటినీ కొట్టివేద్దామనే ధోరణిలో ప్రవర్తిస్తే, ఇలాంటి భూస్వాముల దౌర్జన్యాలను ప్రభుత్వం అరికట్టలేదు

ఉభయ శాసనసభల్లో ప్రతిపక్షాల సభ్యులు చేసిన ప్రసంగాలలో భూస్వాముల దౌర్జన్యాలను, గురించి, అధికారుల అక్రమాలను గురించి అనేక ఘటనలు వెల్లడైనాయి. నిజానికి జరుగుతున్న దౌర్జన్యాలలో అక్రమాలలో ఇవి కొన్ని మాత్రమే.

అదిలాబాద్‌జిల్లా ఆసిఫాబాద్ తాలూకా పులిపిట్ట గ్రామంలో 30 సంవత్సరాలుగా 400 ఎకరాల భూమి, అక్రమంగా భూస్వాముల అధీనంలో ఉన్నదని ఆ భూస్వామి రైతులనుండి కౌలు వసూలు చేస్తున్నాడని రెవిన్యూ మంత్రే అంగీకరించారు.

మరి ఇంతకాలం అక్కడ రెవిన్యూ అధికారులు ఏమిజేస్తున్నట్లు? మంత్రిగారి దృష్టికి వచ్చిన తర్వాత ఆయన ఏ చర్య తీసుకోబోతున్నారు? లేక తీసుకోబోతున్నారని కోరుతున్నాను.

మెదక్‌జిల్లా పంచాయితీసమితి అధ్యక్షునిపై లంచగొండి అరోపణలు వచ్చాయి అవి నిజాలని విచారణలో తేలాయి ఆ అధ్యక్షుడు ఒక మంత్రిగారి అల్లుడు. ఇంతవరకూ ఆయనపై ఏ చర్య తీసుకోబడలేదు

అవినీతిని అరికడతానని ముఖ్యమంత్రి సంజీవరెడ్డిపదవీస్వీకారం చేసిన వెంటనే ఒకటికిరెండుసార్లు వాగ్దానం చేశారు. ఆ ప్రకటనకు ప్రతిపక్షాలవారందరూ హర్షం వెలిబుచ్చారు అటి ఆశయ ప్రకటనలను వెంటనే ఆచరణలో పెటాలనీ - ఈ రెంటికి మధ్య వ్యవధి కూడదని ముఖ్యమంత్రికి తెలియజెప్పడమే ఈ ఉదంతాలను ప్రస్తావించడంలో మా లక్ష్యం

ఆశయాలకూ, ఆచరణకూ మధ్య అంతులేని అఖాతం ఏర్పరచటం ఆశయాలకు పూర్తి విరుద్ధంగా ప్రవర్తించటం గత 14 ఏండుగా కాంగ్రెసు మంత్రులకు పరిపాటి అయింది. ఆ వరవడి నుండి పరిపాలనను మళ్ళించటం నేటి తక్షణ కర్తవ్యం

రాష్ట్రంలోని, యన్ జి వోలు, గ్రామోద్యోగులు, ఉపాధ్యాయులు తమ న్యాయమైన కోర్కెలపై ఎన్నికలముందు ఆందోళనచేసి, ఎన్నికల అనంతరం ఏర్పడనున్న ప్రభుత్వానికి ఒక అవకాశం ఇవ్వవలెననే ఉద్దేశంతో తమ ఆందోళనను నిలిపి ఉన్నారు. ధరల పెరుగుదలకు ఏమాత్రం సరిపోని జీతాలు, అవమానకరమైన రహస్య ఫైళ్ళ పద్ధతి మొదలైనవి ఎన్ జి వోలను తీవ్రంగా వేధిస్తున్న సమస్యలు

'ఎన్ జి వోలు నన్ను అర్థం చేసుకోవాలి' అని పదవి స్వీకరించిన వెంటనే సంజీవరెడ్డిగారన్నారు. ఆ మాట కర్తమేమో తెలియదు తాత్కాలిక బడ్జెటును ప్రవేశపెడుతూ, ఉపాధ్యాయులకు ఎన్ జి వోలకు కొద్దిగా వేతనాలు పెంచటమే రాష్ట్రప్రభుత్వ ఖర్చులు ఎక్కువగాపెరుగటానికి కారణమైనట్లు ఆర్థిక మంత్రి చిత్రించారు.

ఉద్యోగుల కోర్కెలన్నీ నిరాకరించే ధోరణి ఆర్థికమంత్రి మాటలలో వ్యక్తమౌతున్నది.

కనుకతన సమస్యలన్నిటి పట్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తన వైఖరిని స్పష్టం చేయటం అవసరం. కేవలం యుక్తివాదం. తర్కవంచనకాక, వాస్తవ పరిస్థితుల అవగాహన ద్వారానే నేడు రాష్ట్రాన్నెదుర్కొంటున్న సమస్యలు కొంచెమైనా పరిష్కారం కాగలవు.

అట్టి సాహసాన్ని తెగువను ఆంధ్ర మంత్రివర్గం ప్రదర్శించగలదా?

కీతవారిగూడెంలో బహిరంగసభ

హుజూర్‌నగరు, మార్చి 26

హుజూర్‌నగరు తాలూకా కీతవారిగూడెంలో ఈనెల 18 వ తేదీ రాత్రి శ్రీ రామచంద్రయ్యగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది సభికు దాదాపు వెయ్యిమంది ప్రజలు హాజరైనారు జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ దొడ్డా నరసయ్య, తాలూకా నాయకులు శ్రీ మేకనబట్లు బుట్టయ్య, శ్రీ ఆకబండి లక్ష్మీనారాయణరావుగార్లు సభలో పాల్గొన్నారు.

శ్రీ దొడ్డా నరసయ్యగారు ఉపన్యసిస్తూ, ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అక్రమాలను పేర్కొన్నారు. ఈ నియోజకవర్గంలో దౌర్జన్యం రాజ్యమేలుతోందని, అవినీతి గరిచింగని ప్రకటించారు. ఎన్నికల తర్వాత కూడ కాంగ్రెస్ ఆగడాలు సాగిస్తున్నదని తెలిపారు. దౌర్జన్యం తాత్కాలికమే విజయం మేదని అన్నారు.

తర్వాత శ్రీ ఆకబండి లక్ష్మీనారాయణగారు మాట్లాడుతూ, రైతులు తాలూకా సంఘాలలో సంఘటితపడి, గ్రామాట్వారీలు కిస్తువసూళ్ళలోను బకాయి వసూళ్ళలోను చేస్తున్న మోసాలను అరికట్టాలని కోరారు.

పిమ్మట శ్రీ మేకనబట్లు బుట్టయ్యగారు ప్రసంగిస్తూ, గీత పారిశ్రామికుల సమస్యలను వివరించారు. హుజూర్‌నగర్ తాలూకాలో సరిహద్దుకు పడిమెళ్ళకనకు మద్యనిషేధం అమలు జరుపక బూరుకుంటున్నారని, అందువల్ల దాదాపు రెండవందల కుటుంబాలకు నిరుద్యోగ ప్రమాదం ఏర్పడిందని తెలిపారు కాబట్టి గీత పారిశ్రామికులంతా ఐక్యమై కమ్యూనిస్టు నాయకత్వాన పోరాడటానికి సిద్ధం కావాలని కోరారు.

పార్లమెంటుకు మంత్రి చెప్పు నిరాకరించిన వివరాలు పత్రికలో వెల్లడి

లోక్‌సభలో హక్కుల తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 26

పార్లమెంటుకు మంత్రి సమర్పించడానికి నిరాకరించిన, ఇటలీ నూనె కంపెనీతోని మన ప్రభుత్వఒప్పందం వివరాలను "సెట్స్‌మన్" పత్రిక ప్రకటించడం "చాలా తీవ్రవిషయం" అని స్పీకరు అన్నారు.

సభలో ఈ విషయమై శ్రీ హేంబారువా తెచ్చిన హక్కుల తీర్మానంపై మాట్లాడుతూ, ఆయన, "దాన్ని నేను చాలా తీవ్రవిషయంగా భావిస్తున్నాను హక్కుల తీర్మానం విషయం లేవుచూద్దాం" అన్నారు.

అంతకు పూర్వం నూనె, గనుల శాఖామంత్రి శ్రీ మాలవీయా మాట్లాడుతూ "ఇప్పుడు ఇటలీలోవున్న మన అధికార ప్రతినిధివర్గం ఏథెన్సా ఒక ఒప్పందానికి వచ్చిందేమో నాకు తెలియదు. "సెట్స్‌మన్ పత్రిక ఫిల్లాంగ్ విలేకరికి, పత్రికలో ప్రకటించిన వివరాలన్నీ ఎట్లా తెలిశయో నాకు తెలియదు" అన్నారు

ఇంతకుపూర్వం ప్రశ్నోత్తరాలు జరుగుతున్నప్పుడు ప్రభుత్వానికి కొన్ని విదేశ నూనె కంపెనీల మధ్య కుదిరిన ఒప్పందాలను పార్లమెంటుకు తెలియచేయడం సాధ్యం కాదని శ్రీ మాలవీయా అన్నారు.

స్పీకరు: ఒప్పందం వివరాలనుగురించి చాలా సున్నితమైన సమస్య ఇందాకటి విచారణలు ఆయన (శ్రీ మాలవీయా సభవారికిగూడా తెలియకుండా వివరాలను పత్రికలలో బయటపెటడం జరుగుతుంటే మన పరిస్థితి ఏమిటో నాకర్థం కాదు మనం సూక్ష్మతంగా వున్నామని నమ్మకంలేదు. ఇది ప్రజాస్వామ్యాన్ని సక్రమంగా వినియోగించుకోడమూ, కేవలం లేక దుర్వినియోగ పరచుకోడమూ, ఇది సభాహక్కుల భంగానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు ఈ విషయాన్ని నేను పూర్తిగా విచారించదలుచుకున్నాను"

తరువాతి స్పీకరు సెట్స్‌మన్ పత్రికలోని కొన్ని భాగాలను చదివి వినిపించారు అందులో "పార్లమెంటులో మాకు కాబోయే మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా వెల్లడించడానికి నిరాకరించిన ఒప్పందపు వివరాలలో ఈ క్రింది కీలక అంశాలు వున్నవి" అని వున్నది

శ్రీ మాలవ్యా మాట్లాడుతూ తాను ఈరోజు ఉదయం 9 గంటలకు ఢిల్లీ వచ్చానని అప్పుడు పత్రికలో ప్రకటించిన వివరాలు మా శాసనమని అన్నారు "ఈ విషయమై మా కార్యాలయంలో విచారించాను వారు తమకు తెలియదన్నారు. కొన్ని ప్రత్యేక ఏర్పాటులతో సెట్స్‌మన్ వాస్తవం విలేకరితో వివరాలను సేకరించి వుండవచ్చు ఇందులో ప్రచురించిన చాలా విషయాలను గత సంవత్సరం, ఆగస్టులోనో, సెప్టెంబరులోనో నేను ఈ భవనంలో తెలియచేశాను. వివరాలు ఇటలీలో కుదిరాయోలేదో తెలియదు. నా కార్యదర్శిని ఈ విషయం నాగిం అంటేలేదు ఈ విషయంపై రేపు మరికొంత సమాచారం మాట్లాడదలిచ్చాను.

ఇటలీకి వెళ్ళిన మన అధికారులు లేదా నా తిరిగివచ్చారా అని ప్రశ్నించగా తనకు ఆ విషయం తెలియదని శ్రీమాలవీయా అన్నారు

గౌహాన కావడం లేదన్నారు

భారతదేశ ఎటాల్లో భారత దేశ భూభాగాలుగా చూపబడిన ప్రాంతాల నుండి చైనావారు నిష్క్రమించాలని అంటూనే, చైనా వారి పటాల్లోని భూభాగాల నుండి భారతదేశం వెనక్కి రావాలని ఇది జగడాలు జరుగుతున్నంతసేపు వుండే ఏర్పాటని రెండు సంవత్సరాల క్రితం చెప్పడం జరిగింది దగ్గరలో జరుగుతున్నంతసేపు పొగడయానానికి, ఒంటెల ప్రయాణానికి చాలా పురాతన మైనదియైన ఆక్సాయిచిన్ రోడ్డును చైనా వారు ఉపయోగించు కొనవచ్చునని అన్నాము చైనా వారు వీటిని నిరాకరించారు. అప్పటినుండి ఈ సమస్య తిరిగి రాలేదని శ్రీ నెహ్రూ అన్నారు

చైనావారు ఆక్రమించుకున్న ఉత్తరలడాక్ ప్రాంతంలో చాలా కొద్దిభాగం వరకే ఆక్సాయిచిన్ రోడ్డు వున్నదని ఆయన తెలియచేశారు భారతదేశం చేసిన నూనెల ప్రకారం మనం పెద్దగా కాక్కుకోవలసిన అవసరంలేదు ఒక పూటో, రెండుపూట్లోతిప్పు దగ్గలు జరుగుతున్నప్పుడు చైనావారు వెనక్కి వెళ్ళిపోవాలని ఉద్దేశంతో అది చేయబడింది ఈ నూనెల లడక్ కుమాగమేసంబంధించినది అని శ్రీ నెహ్రూ వివరించారు

గుంతకల్లులో విద్యుత్ కార్మికుల "కోర్కెల దినం"

గుంతకల్, మార్చి 27

విద్యుచ్ఛక్తి కార్మికుల "కోర్కెల దినం" సందర్భంలో నిన్న సాయంత్రం గుంతకల్లు విద్యుచ్ఛక్తి కార్మికులు ఊరేగింపు జరిపారు

ఊరేగింపు కర్మాగారపు ప్రాంగణమైన మ్యునిసిపల్ అనుబంధ పని ముగిసింది. ఊరేగింపు సందర్భంలో ప్రసంగకులు నినాదాలిచ్చారు.

అనుబంధపని ఈ ప్రాంతి కార్యదర్శి శ్రీ కె కృష్ణమాచారిగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

కార్మికుల కోర్కెలను గురించి శ్రీ వి. సుబ్బారావుగారు ప్రసంగించారు. కార్మికులు విద్యుతంగా ఉండవలసిన అవసరాన్ని గురించి, తద్వారా తమ కోర్కెలను సాధించుకోవాలని శ్రీ కె ఆర్ వీరన్న కోరారు

వేతనాలను పెంచాలనీ, వర్కర్ ఛార్జ్ నిబంధనకి అనారోగ్యానికి సంబంధించి. సెలవు మంజూరుచేయాలనీ, మూడు సంవత్సరాలు పనిచేసినవారిని పర్మనెంట్ చేయాలనీ సభ తీర్మానించింది

తమ కోర్కెలను తంతులద్వారా రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి విద్యుచ్ఛక్తి శాఖామంత్రికి, ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య గారికి, లేబర్ కమిషనర్ గారికి తెలియచేశారు

(వి. వి.)

కంట్రాక్టర్ ఆరోగ్యం

బిడ్జిటౌన్, మార్చి 26

క్రికెట్ బంతి దెబ్బతగల్లి కెండు సాయి తిన్న ఆస్ట్రేలియన్ భారత క్రికెట్ ఆటగాడు శ్రీ కంట్రాక్టర్ ఆరోగ్యపరిస్థితి నేడు చాలా సంతృప్తికరంగా ఉన్నదని డాక్టరు చెప్పారు

ద్వారపూడిలో గోడౌన్ సౌకర్యాలు హెచ్చించాలి

శాసనసభలో అనపర్తి నియోజకవర్గ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పాలచర్ల పనసరామన్న అభ్యర్థన

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, మార్చి 26

రాష్ట్రానికంతకూ వారం వారం జరిగే మార్కెటలో పెద దైన లక్షలకొలది రూపాయల బట్టల వర్తక కేంద్రమూ అయిన ద్వారపూడిలో సరకుల నిల్వకు సరియైన గోదాములు ఇతర సౌకర్యాలులేవనీ, అందుచేత ప్రభుత్వం వెంటనే ఈ విషయంలో తగు చర్య తీసుకోవాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పాలచర్ల పనసరామన్న నేడు శాసనసభలో అన్నారు.

బడ్జెట్‌పై జరిగిన చర్చలో మాట్లాడుతూ శ్రీ పనసరామన్న ఇంకా ఇలా అన్నారు.

జిల్లాలో ఫెర్ స్టేమన్లు చాలా తక్కువగా ఉన్నాయనీ అందుచేత త్వరలోనే వీటిసంఖ్యను పెంచాలనీ అన్నారు

తమ నియోజకవర్గంలో ప్రధాన వృత్తిగా ఉన్న చేనేతపరిశ్రమను అభివృద్ధి పొందాలంటే చేనేత సహకార సంఘాలలో ప్రస్తుతం కొద్దిమందికి మాత్రమే సభ్యత్వాన్ని తొలగించాలనీ, అందుకు సహకార సంఘాల నిబంధనలను మార్చి చేనేతపారిశ్రామికులందరూ అందులో చేరేటట్టు చేయాలనీ అన్నారు.

జనాభాదామాలకనుగుణంగా పెరగడం మద్యనిషేధం - ఈ రెండూ రాష్ట్రఖజానాకు చిల్లులు పెట్టాయనీ ఈ రెంటికీ స్వస్తిచెప్పి ప్రజలకు ఆరోగ్యకరమైన పరిస్థితి కొనసాగుతుందనీ అన్నారు. ఇంకా ఇలా అన్నారు.

"ఆదాయాన్ని బట్టి, ఆదాయంలో పెరుగుదలను బట్టి పన్నులు విధించే పద్ధతి అవలంబించాలి. త్రైతీయ ప్రణాళిక మొదటి సంవత్సరంలో ఏమీ పన్నులు విధించలేదు. ఎన్నికలు వస్తుందుండటంవలన కి ఆర్థికమంత్రికి అవిధంగా చేయడానికి వీలుకుదిరి పోయాయి ఇప్పుడు ఎన్నికలు తమిపోయాయి కనుక ప్రజలమీద పన్నుల భారం పెంచడానికి తియారవుతున్నారు.

సహకార సంఘాలద్వారాను, జిల్లా పరిషత్తు ద్వారానుపంచుతున్న ఎరువులు రైతులు అవసరాలకు అందకుండా కొద్దిమంది పలుకుబడి కలిగినవారికి మాత్రమే అందుతున్నాయి. అందుచేతఎయే ప్రాంతంలో ఏయే సాగుబడికి ఎంతకోటా ఇవ్వబడిందో ప్రజలకు తెలియచేయాలి

మండపేట రోడ్డును సిమెంటు చేయాలనీ, ఆస్పత్రిని పెంచాలనీ, అనపర్తిలోని ఏ ఎల్. టి కార్మికులకు ప్రావిడెంట్ నిధి స్కీము అమలు జరిపేటట్టు చేయాలనీ శ్రీ పనసరామన్న కోరారు.

శ్రీ సంగం నాయుడు (కాం) మాట్లాడుతూ 1958 లో పదలకు కోట్టుకొనిపోయి సంకటి వంతెనను స్థాపన జరిగిందనీ అన్నారు.

శ్రీ ఎల్. లక్ష్మీకాంతరావు (కాం) ఆర్థిక సంవత్సరం ఏప్రిల్‌లో గాక జూన్‌లో ప్రారంభమయ్యేటట్టు చూడాలని అన్నారు

శ్రీ యస్. జగన్నాథం (స్వతంత్ర) మాట్లాడుతూ ప్రతిరోజు జరుగుతున్న దుబారా అరికడితే ప్రజలపై పన్నులు అవసరం లేదనవలసిన అవసరం లేదన్నారు. పూరు పై పూరుపడ్డా కారణంపై కేసులుడగు అన్నట్లు కోట్లకు కోట్లు ఆదాయపు పన్ను విధించుతున్నప్పటికీ, విపరీత లాభాలు సంపాదించుతున్న వారు పన్నులభారం మీద పడకుండా తప్పించుకుపోతున్నారనీ అదేవిధంగా వడ్డీ వ్యాపారస్థులు విపరీత వడ్డీలు వేసి డబ్బు దండుకుంటున్నారనీ వీరిపై తగినంతగా పన్నుల విధించడంలేదని అన్నారు. ఈవర్గాలపై పన్ను వేస్తే పేద ప్రజలపై కొంత భారం తగ్గుతుందని అన్నారు.

శ్రీ టి. వి. రాఘవులు (కాం) మాట్లాడుతూ ధరలు పెరిగినప్పటికీ ప్రజలు తమవి ప్రమాణంపెరిగిన విషయం గమనించాలని అన్నారు. విద్యుచ్ఛక్తి విషయంలో గ్రామీణ ప్రజలు అవసరాలను నిర్లక్ష్యం చేయరాదని అన్నారు

శ్రీ చిన్న అప్పారాయుడు (కాం) మాట్లాడుతూ విశాఖజిల్లాలో చెరువులు ఎప్పుడూ మూసుకుపోయి కింపోనే ఉంటాయని ప్రతి ఏడాదీ మరమత్తులు పోతుంటాయని

శ్రీ సిద్దయ్యనాయుడు (కాం) అడవి పోరంబోకుల క్రింద చాలా భూములను బంజరు భూముల పంపకంనుండి మినహాయించారు.

శ్రీ ధర్మబిక్షం (కమ్యూనిస్టు) మాట్లాడుతూ, న్యాయపద్ధతుల ద్వారా ఏ కెరటం ఎప్పుడూ మద్యనిషేధాన్ని అమలుజేయడంలో విజయం పొందలేదని అన్నారు కెనడాలో 80 సంవత్సరాలు అమలుజరిపిన అనంతరం మద్యనిషేధాన్ని తొలగించివేశారనిఅన్నారు. అమెరికాలో నాలుగు సంవత్సరాలు నిషేధం అమలుజరిపి తొలగించివేశారు. రష్యాలో ఆరుపంచవర్షపరాలు అమలు జరిపి ఆ తరువాత ఉపసంహరించారు యూనీ దీనిని అధ్యయనం చేసి నిపుణులు పరిశీలించాలనీ అన్నారు శ్రీ జి వెంకటేశ్వర్లు (కాం) ఆర్. టి. సి బస్సులు చాలా ఆలస్యంగా నడుస్తున్నాయని అన్నారు.

ఆంధ్రజిల్లాలో మద్యనిషేధం తొలగించి ఉట్టయితే అయిదేళ్ళలో 45 కోట్ల రూపాయలు వచ్చి ఉండేవన్నారు ఈ ప్రణాళికాకాలంలో ప్రజల విధించే పన్నుతో ఇది సమానంగా ఉండేనన్నారు.

ఈ విధంగా ఆదాయం పోవడమే గాకుండా మద్యనిషేధాన్ని అమలు జరుపడానికి అదనంగా ఖర్చు అవుతున్నదని అన్నారు

తెలంగాణా నిధులలో నిల్వ ఉండంటే అక్కడమద్యనిషేధం ప్రవేశపెట్టకపోవడమేనన్నారు. ఆంధ్రజిల్లాల సరిహద్దులపొడవునా 10 కిళ్ళ మీర తెలంగాణాలో మద్యనిషేధం దొడ్డిదారిన ప్రవేశపెడుతున్నారనీ దీనిని ప్రవేశపెట్టడానికి వీలులేదనీ అన్నారు.

శ్రీ ఎమ్. కాశిరావు (కాం) పంటలు చెడిపోకుండా మునుగునీటి పారుదల పథకాలను చేపట్టాలన్నారు

శ్రీ పూల సుబ్బయ్య (కమ్యూనిస్టు) పన్నులు వసూలుకు లేకుండా ఆదాయాలను పెంచే అనేక ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారు "శ్రమించడానికు సమపరిమాణం యివ్వకుండా 10 ఏళ్ళు బాయిదా వేయండి. మద్యనిషేధాన్ని రద్దు చేయండి జనాభా ప్రాతిపదికపై ఆదాయాలను పంచవలసిందిగా ఫైనాన్స్ కమీషన్‌ను కోరండి. విలాసపన్నులు మీద ఎక్కువ పన్నులు విధించండి" అన్నారు.

విద్యుచ్ఛక్తి సరఫరా గురించి మాట్లాడుతూ గుంటూరు ప్రాంతాలలో వ్యవసాయ పద్ధతులు చాలా వెనుకబడి ఉన్నవి గనుక, విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం ద్వారా ఆ వెనుకబడిన తనాన్ని పోగొట్టగలరా? గావిద్యుచ్ఛక్తి సరఫరా ఏమాత్రం సరిపోవడంలేదు. వ్యవసాయాభివృద్ధి ప్రణాళికలకు 80 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది చాలా తక్కువ మొత్తం

ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాల్లో తక్కువఖర్చు పెట్టారు మిగిలిన మూడు సంవత్సరాలలో దాదాపు 60 కోట్ల ఖర్చుపెట్టి దలచుకుంది ఇలు వంటిఖర్చు విధానం చాలా అస్థవ్యస్థంగా ఉండడం, ఆకస్మిక పెరుగుదలగా ఖర్చుచేయడం, అందువలన దుబారా కావడం జరుగుతుంది

కరువు నివారణకు రు 12 లక్షలు మాత్రం కేటాయించారు. ఇది చాలా స్వల్ప మొత్తం ఇది ఏ విధంగా సరిపోయేదీ తెలియదు

ఎర్రగొండపాలెంలో మైనర్ ఇరిగేషన్ పనులు చాలా అవసరం ఈ ప్రాంతం బాగా వెనుకబడి ఉన్నది గనుక ఎక్కువ ఇరిగేషన్ ప్రాజెక్టులను మంజూరు చేయాలి

బడ్జెట్‌లోని మొత్తాలను అటూ యిటూ ఎక్కువగా కేటాయిందడం తరచు ఒకపారికేటాయించిన తరువాతి సర్దుబాటని మార్చకూడదు."అన్నారు.

శ్రీ పాలచర్ల పనసరామన్న

'మంచిపని చేయడానికి మనసు కలిగివుండాం'

చైనాతో చర్చలలో వైఖరిపై శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, మార్చి 26

"చైనా మాదిమీంటుంన్న, ఆక్రమించుకున్న భారతదేశానికి చెందిన భూభాగాలను వెంటనే భారతదేశం వదులుకోదు కాని, ఫలితగా చిన్న భూభాగం మీదా మాదాఅన్నదిపర్చుకోగలుగుతుంది అని శ్రీ నెహ్రూ శ్రీ రామిరెడ్డిగారు లోక్ సభలో అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పారు.

చైనా ప్రభుత్వ వైఖరిపట్ల చిన్న చిన్న తగాదాల విషయమైనా చర్చలకు సిద్ధం కావచ్చునాని ప్రభుత్వం చిన్న విషయాలపై చైనా పరేమానూర్థిగా వ్యవహరించవచ్చునా అని శ్రీ ఎ. డి మణి అడిగారు

శ్రీ నెహ్రూ: ఎవరు అటువంటి వైఖరి అవలంబించినా సరియైన పని చేయడానికు మనం ముందుగా సిద్ధంగానే వుండాలని ఆశిస్తాను.

'వాషింగ్టన్' పోస్టు పత్రిక ఇంటర్వ్యూలో వచ్చిన ఆర్టికిల్ రోడ్డు కాలు విషయం తిరిగి ప్రస్తావించి, ఆ విలేకరికి తాననుకొని తప్పుడు అభిప్రాయం ఏవిధంగా ఏర్పడ్డదో అవగాహన కావడం లేదన్నారు

భారతదేశ ఎటాల్లో భారత దేశ భూభాగాలుగా చూపబడిన ప్రాంతాల నుండి చైనావారు నిష్క్రమించాలని అంటూనే, చైనా వారి పటాల్లోని భూభాగాల నుండి భారతదేశం వెనక్కి రావాలని ఇది జగడాలు జరుగుతున్నంతసేపు వుండే ఏర్పాటని రెండు సంవత్సరాల క్రితం చెప్పడం జరిగింది దగ్గలు జరుగుతున్నంతసేపు పొగడయానానికి, ఒంటెల ప్రయాణానికి చాలా పురాతన మైనదియైన ఆక్సాయిచిన్ రోడ్డును చైనా వారు ఉపయోగించు కొనవచ్చునని అన్నాము చైనా వారు వీటిని నిరాకరించారు. అప్పటినుండి ఈ సమస్య తిరిగి రాలేదని శ్రీ నెహ్రూ అన్నారు

చైనావారు ఆక్రమించుకున్న ఉత్తరలడాక్ ప్రాంతంలో చాలా కొద్దిభాగం వరకే ఆక్సాయిచిన్ రోడ్డు వున్నదని ఆయన తెలియచేశారు భారతదేశం చేసిన నూనెల ప్రకారం మనం పెద్దగా కాక్కుకోవలసిన అవసరంలేదు ఒక పూటో, రెండుపూట్లోతిప్పు దగ్గలు జరుగుతున్నప్పుడు చైనావారు వెనక్కి వెళ్ళిపోవాలని ఉద్దేశంతో అది చేయబడింది ఈ నూనెల లడక్ కుమాగమేసంబంధించినది అని శ్రీ నెహ్రూ వివరించారు

కొత్తగూడెం బొగ్గు గనుల్లో పని బంద్

గోరక్‌పూరీలను అక్కడనుండి పంపివేస్తేనే గాని పనిలోకిరామని కార్మికుల హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 26

కార్మికులలో పోటీపెటి వారి ఐక్యతను భగ్నం చేయడానికి మేనేజిమెంటు ఉత్తరప్రదేశ్ నుండి తీసుకొనివచ్చిన గోరక్‌పూర్ కార్మికులను పంపివేస్తేతప్ప తాము పనిలోకి వెళ్ళరాదని కొత్తగూడెం బొగ్గుగని కార్మికులు నిశ్చయించారు.

గోరక్‌పూర్ కార్మికులకు స్థానిక కార్మికులకు ఘర్షణలు జరిగిన విషయం ఇంకుపై ప్రభుత్వ కాల్పులు కాల్చిన విషయం పాఠకులకు విదితమే

గని కార్మికులు పనిలోనికి రానందున గత అయిదురోజులుగా గనులలో పని స్థంభించిపోయింది ఒక్క కార్మికులు గూడా పనిలోనికి వెళ్ళటంలేదు

గనికార్మికులు పనిలోనికి రానందున గత అయిదురోజులుగా గనులలో పని స్థంభించిపోయింది ఒక్క కార్మికులు గూడా పనిలోనికి వెళ్ళటంలేదు

కొత్తగూడెంలో ఇటీవల జరిగిన ఘటనలో మొత్తం 28 మందిని పోలీసులు అరెస్టు చేశారు ఇక్కడ గోరక్‌పూర్ కార్మికులకు సానా కార్మికులకు మధ్యజరిగిన ఘర్షణలో కలుగు మరణించారు పోలీసు కాల్పుల్లో ఒకరు మరణించారు.

పరిపాలనా వ్యయంలో పెరుగుదల: సంక్షేమశాఖ కేటాయింపులలో కోత

ప్రభుత్వ దుబారా ఖర్చులపై శాసన మండలిలో ప్రతిపక్ష ఉప నాయకుడు శ్రీ కొల్లా వెంకయ్యగారి విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 26

పరిపాలనా ఖర్చులు అవసరాలతో నిమిత్తం లేకుండా విపరీతంగా పెరిగిపోతున్నాయని నేడు శాసన మండలిలో ప్రతిపక్ష ఉప నాయకుడు శ్రీ కొల్లా వెంకయ్యగారు నిశితంగా విరసించారు.

ప్రభుత్వ వ్యయంలో దుబారా అమితంగా జరుగుతున్నదని యీ దుర్వ్యయాన్ని వెంటనే అరికట్టలేని ప్రభుత్వానికి ప్రజలను ఎక్కువ పన్నులు చెలించమని కోరేహక్కు లేదని వ్యాఖ్యానించారు

కిలెక్టరుకార్యాలయాలు, తాలూకా ఆఫీసులలో పాటు పొదుపు చేయడానికి వీలు అవకాశాల పరిశీలనకు జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులు పని చేసే తీరునుకూడ తనిఖీ చేయాలన్నారు

కేంద్ర ఆదాయంలో మన వాటా తగ్గుదల

మూడవ ఫైనాన్సు కమిషన్ సిఫారసులనుగురించి, తద్వారామన రాష్ట్రానికి జరిగిన లాభనష్టాలనుగురించి శాసన మండలిలో శ్రీ వెంకయ్యగారు ప్రసంగిస్తూ ఇంకా ఇలా చెప్పారు:

"ఈ సిఫారసుల రీతిలో పైపైన చూస్తే ఆదాయపుపన్ను,మూలధనపన్నుల సంకాల క్రింద పూర్వం మనకు వచ్చిన దానికంటే ఇప్పుడు హెచ్చు మొత్తం లభ్యమవుతున్నట్లు కనిపించినా నిజానికి ఆ వచ్చేదానికంటే చాలా పడిపోయింది.

"ఉదాహరణకు ఆదాయపు పన్నులో పూర్వంమనకు 8.08 శాతం వస్తే ఇప్పుడు 7.01 శాతం మాత్రమే దొరుకుతుంది

"ఇలాగే మూలధనపన్నుల సంకాల క్రింద పూర్వం మనకు 9.33 శాతం వచ్చిందానికి ఇప్పుడు 8.28 శాతం మాత్రమే లభ్యమవుతుంది. కాబట్టి దీని అంతటినీ ప్రభుత్వం గురించి కేం

400 ఎకరాల పోరంబోకు భూస్వామి స్వాధీనం

దానిపై రైతుల నుండి కౌలు వసూలు

ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న అక్రమం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 26

ఆదిలాబాదు జిల్లా ఆసిఫాబాద్ తాలూకా పుల్లిపటా గ్రామంలో ఒక భూస్వామి 80 సంవత్సరాల క్రిందట నాల్గువందల ఎకరాల పోరంబోకు భూమిని తన స్వాధీనంలో వుంచుకొని దానికి రైతులనుండి కౌలు వసూలు చేస్తున్నాడని శేడు శాసన సభలో శ్రీ బి. గంగారాం ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్ర రెవిన్యూ మంత్రి అంగీకరించారు.

ఈ అక్రమణను రెవిన్యూ అధికారులు 1958 నుండి మా త్రమే వసూలు చేస్తున్నారనీ, అంతకు ముందు అధికారులు ఈ విషయం ఎందుకు పట్టించుకోలేదో తనకు తెలియదని మంత్రి అన్నారు.

ఎక్స్టెన్షన్ ఆఫీసర్ల జీతాలు

వివిధ పంచాయతీ సమితులలో పని చేసే సమితి ఎక్స్టెన్షన్ ఆఫీసర్ల జీతాలస్కేళ్ళలో కొంతభేదమున్నదనీ, ఆ ఆఫీసర్లు ముందు పనిచేసినవున్న శాఖలలో వున్న జీతం స్కేళ్ళే ఇందుకు కారణమనీ శ్రీ పి. శ్రీనివాస్ ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రణాళికా మంత్రి వెల్లడించారు.

ఆయా శాఖల జీతాల స్కేళ్ళ విషయంలో సమిటీ తగు సూచనలు తీసుకొంటే తప్ప ప్రణాళికా శాఖ చేయలేని దేనిమీ లేదన్నారు.

ఉపాధ్యాయుల పని భారం

ఉపాధ్యాయుల పని గంటలు పెరిగాయని విద్యామంత్రి శ్రీ పి. జి. రాజు శ్రీ సింగరాజు రామకృష్ణయ్య గారి ప్రశ్నకు సమాధానమిస్తూ

కొంతమంది ఉపాధ్యాయులు నర్సరీ విద్యార్థులకు పాఠాలు చెప్పవలసి వస్తున్నదనీ కాబట్టి ఆ విధంగా కూడా పనిభారం పెరగలేదా అని ప్రశ్నించగా మంత్రి తనకా విషయం తెలియదన్నారు.

కొంతమంది ఉపాధ్యాయులు అయిదు క్లాసులకు పాఠాలు చెప్పవలసిందని ఉత్తర్వులిస్తున్నారు ఇదికూడ పనిభారం పెరగడమేగదా అని మరొకరు ప్రశ్నించారు

ఏకోపాధ్యాయ పాఠశాలలో ఇది జరుగుతున్నదనీ, ఇగ మన రాష్ట్రంలో కాక, అన్ని దేశాలలోను అమలులో ఉందనీ మంత్రి అన్నారు అయితే ఏకోపాధ్యాయ పాఠశాలల్లో యిద్దరు ఉపాధ్యాయులను నియమించే విషయం ఎందుకు పరిశీలించాలన్నారు

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి జోక్యం కలిగించుకొని స్పష్టీకరించవలసిన ఉపాధ్యాయుల కొరత ఏర్పడిన ప్రస్తుత పరిస్థితిలో ఇది సాధ్యంకాదన్నారు అయితే మన ఉపాధ్యాయులూ, మనమూ తమ శక్త్యనుసారం పనిచేస్తున్నామా అనే విషయం ఎవరికి వారు హృదయ పరిశోధన చేసుకోవాలన్నారు

నెల్లూరులో జిల్లా ఆసుపత్రి భవన నిర్మాణ పథకం ప్రస్తుతం గ్రామీణ శిక్షణ కార్యాలయంలో పరిశీలించబడుతుందనీ, త్వరలో దని మంత్రి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ వెల్లడించారు.

తెలుగు టైపురైటర్ల ఉత్పత్తి

పూర్తిగా పరిశ్రమదారుల బాధ్యతేనని ముఖ్యమంత్రి

హైదరాబాద్, మార్చి 26

తెలుగు టైపురైటర్ల ఉత్పత్తి పూర్తిగా పరిశ్రమదారుల బాధ్యతేనని, ఈ విషయంలో ప్రభుత్వం ఏమీచేయజాలదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శేడు శాసన మండలిలో అన్నారు

తెలుగు టైపురైటర్లను గురించి శ్రీ రామకృష్ణయ్య శేడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ టైపురైటర్లను ఉత్పత్తి చేసే అభిప్రాయం ప్రభుత్వానికి లేదన్నారు.

వీటిని ఉత్పత్తి చేసే పరిశ్రమదారులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తే దాని అడిగి ప్రశ్నకుసమాధానమిస్తూ టైపురైటర్ల ఉత్పత్తి దారులకు విదేశీ మారక ద్రవ్యం విషయంలో తప్ప ప్రభుత్వ సహాయం అవసరం ఉండదన్నారు

ఈ సమస్య 8 సంవత్సరాలుగా నానుతున్నదనీ అని అడగ్గా, ముఖ్యమంత్రి ఇలా అన్నారు :

"ప్రభుత్వం నియమించిన ప్రమాణీకరణ సమిటీ ఒక కీబోర్డును ఆమోదించింది ఈ విషయంలో ప్రభుత్వం చేయవలసి ఏమీలేదు ప్రయివేటు పరిశ్రమదారులు పరిశ్రమ పెట్టదలిస్తే ఆయిదూరుచేస్తే ప్రజలు కొంటారు"

(వి. వి)

అస్సాంలోకి పాకిస్తానీయుల అక్రమ ప్రవేశం

న్యూఢిల్లీ మార్చి 26

పాకిస్తాన్ జాతీయులు అస్సాంలోకి దొంగతనంగా జొరబడకుండా అరికట్టడానికి తగినపని పోలీసు నియమించేందుకు అయ్యేఖర్చు భరించవలసిందిగా అస్సాం ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి శ్రీ దాతార్ నేడు లోక్ సభలో శ్రీమతి ఇలాపాల్ చౌదరికి తెలియజేశారు.

రాష్ట్రంలోని ఇతర జిల్లాలకంటే పరిహద్దు జిల్లాలలో జనాభా రెండింతలు, మూడింతలు పెరిగినందున ప్రభుత్వానికి తెలుసా? అని శ్రీమతి ఇలాపాల్ చౌదరి అడిగారు

"అది నిజమే కొంతమంది దొంగతనంగా జొరబడుతున్నారు దాంతో బాటు పారిశ్రామిక అభివృద్ధి కూడా జనాభా పెరుగుదలకు కొంతకారణం," అని శ్రీ దాతార్ అన్నారు

రాష్ట్రంలో 10 సంవత్సరాల కాలంలో ముస్లింజనాభా 38.56 శాతం పెరిగింది. హిందువులు 32.9 శాతం మాత్రమే పెరిగారు ముస్లిములు అధికంగా పెరుగడానికుల కారణాలను విచారించవలసిందిగా అస్సాం ప్రభుత్వాన్ని కోరడం జరిగింది అని శ్రీ దాతార్ తెలియజేశారు.

గన్నవరంలో ఉద్యోగ సమాచార బ్యూరో

విజయవాడ, మార్చి 26

సివిల్ ఎంప్లాయిమెంట్ సర్వీస్ కేంద్ర ఉద్యోగ బ్యూరో ఒకటి ఈనెల 28 వ తేదీ గన్నవరం సంస్థానాధీశుల సమితిలో ప్రారంభింపబడింది.

విజయవాడ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలో తమ పేర్లు నమోదు చేయించుకొన్నవారు ఈ బ్యూరోలో రిజిస్టర్ చేసుకోవచ్చు.

భారత నూనెకంపెనీ మూలంగా పెట్రోల్ సరకుల ధరల తగ్గుదల

న్యూఢిల్లీ, మార్చి 26

ప్రభుత్వం స్థాపించిన భారత నూనెకంపెనీ పెట్రోలియం సరకుల వ్యాపారం చేపట్టడం దేశంలో పెట్రోలియం సరకుల టోకుధరలు తగ్గడానికి దారితీసిందని కంపెనీ లోకసభకు సమర్పించిన ద్వితీయ వార్షిక నివేదికవల్ల తెలుస్తున్నది.

కంపెనీ నూనెవ్యాపారం చేయడం వల్ల ప్రభుత్వానికి, ప్రభుత్వ సంస్థలకు చేకూరిన లాభాలను దృష్టిలో పెట్టుకొంటే కంపెనీకి వచ్చిన రెండు లక్షల రూపాయల నష్టం పరిగణింపదగినదిగా అంతగా కాదనికూడ ఈ నివేదికలో పేర్కొన్నారు.

మునగేళలో నూనె వ్యాపారంకై గుత్తాధిపత్యం వహించిన్న పాశ్చాత్య నూనె కంపెనీలు హైస్పీడ్ డీజిల్ నూనె వ్యాపారంలో పోటీ తగిలింగనుటవల్ల ఈ నష్టం వచ్చిందని నివేదిక వెల్లడించింది

దిగుమతి చేసుకొనే పెట్రోలియం సరకులు, దేశంలో ఉత్పత్తి అయ్యే పెట్రోలియం సరకులు అమ్మకానికి ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితం భారత నూనె కంపెనీని స్థాపించింది కంపెనీ ఏప్రిల్ నెల్లటి నుండి దేశంలోని వివిధ ప్రాంతాలలో నూనెగిడ్డంగులను ఏర్పాటుచేసి నూనె వ్యాపారాన్ని క్రమంగా అభివృద్ధి చేస్తున్నది

ప్రస్తుతం 447000 టన్నుల నూనెను నిల్వచేయగల గిడ్డంగులను రక్షణశాఖ నుండి విశాఖపట్నం, బొంబాయి, కొచ్చిన్ మొదలగు ప్రాంతాలలో పేర్కొనింది.

బొంబాయి, కాండ్ల, కొచ్చిన్, కలకత్తా నీలుగురి ప్రాంతాలలో కొత్తి గిడ్డంగులను నిర్మిస్తున్నది మొదటిదశలో నూనెను దేశంలోని ప్రధాన మయిన కేంద్రాలలో 1,35 000 టన్నుల నూనెను, దేశ అంతర్భాగంలో లక్ష టన్నుల నూనెను నిల్వచేయగల గోదాములు నిర్మించడం కంపెనీ లక్ష్యం

గని కార్మికుల వేతనాలబోర్డు

న్యూఢిల్లీ, మార్చి 26

గని కార్మికుల జీతాల నిర్ణయానికి సంఘాన్ని నియమించాలని విజ్ఞప్తిచేయబడింది అని కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అబీద్ అలీ నేడు రాజ్యసభలో శ్రీ యం. పి. భార్గవకు తెలియజేశారు.

ఆంధ్రకు ప్రత్యేక రైల్వే మండలం

రాజ్యసభలో శ్రీ కె. యల్. నరసింహం డిమాండు

న్యూఢిల్లీ, మార్చి 26

ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే మండలం ఏర్పాటుచేయాలని రాజ్యసభలో తాత్కాలిక రైల్వే బడ్జెట్ పై మాట్లాడుతూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. యల్. నరసింహం కోరారు

ప్రస్తుత లోక్‌సభ స్పీకరుగా పర్నారు పదవి

న్యూఢిల్లీ, మార్చి 26

ప్రస్తుతం లోక్ సభ స్పీకరుగావున్న శ్రీ అనంతశయనం అయ్యంగారు వచ్చే లోక్ సభలో స్పీకరుగా వుండబోరని తెలుస్తున్నది.

ఎన్నికలలో కాంగ్రెస్ మంత్రులచే కుల మత ప్రచారం

రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్త ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 26

జనరల్ ఎన్నికలలో కొంతమంది కాంగ్రెస్ మంత్రులే కుల మత ప్రచారం చేశారని రుజువుచేయటానికి వారు వేసిన పోస్టర్లు కొన్ని తనవద్ద ఉన్నవనీ, ఎన్నికలలో కొన్ని రాజకీయపార్టీలు చేసిన కుల మత ప్రచారాన్ని గూర్చి విచారించడానికై ఒక కమిషన్‌ను ప్రభుత్వం నియమించాలనీ, రాజ్యసభలో కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త కోరారు

తాత్కాలిక బడ్జెట్ పై రాజ్యసభలో చదవబడ్డాయి. కులమత ప్రచారానికి ఏ వ్యక్తులు, ఏ పార్టీలు ఎంతవరకు బాధ్యులో కమిషన్ నిర్ణయించాలి. రాజకీయాలలో మతాన్ని జొప్పించరాదు కులమత తత్వాన్ని వ్యతిరేకించే పార్టీలన్నీ ఈ సమస్యపై ఐక్యం కావచ్చు"

కాంగ్రెస్ పార్టీ వ్యాపారులనుండి, పెద్ద పరిశ్రమదారులనుండి పెద్ద మొత్తాలను ఎన్నికల నిధికి వసూలు చేసిందని శ్రీ భూపేష్‌గుప్త అన్నారు. ఇది వాతావరణాన్ని చాలా కలుషితం చేస్తుందనీ, దీనివల్ల అధికారంలో వున్న పార్టీపై కొన్ని రకాల ఒత్తిళ్లు రాగలవనీ అన్నారు.

పరిపాలనాధ్యక్షుడు పరిశుద్ధంగా వుండవలసిన అవసరాన్ని నొక్కి చెప్పుతూ, శ్రీ గుప్త ఇలా అన్నారు.

ఉద్యోగంనుంచి రిటైర్ అయిన ఐ. సి. యస్. ఆఫీసర్లకు గుత్తపట్టు బందారి కంపెనీలు తమకు పెన్షనులో ఉద్యోగాలిస్తున్నారు వీరు పరిపాలనను కలుషితం చేస్తున్నారు

"కంపెనీలలో పెద్ద పెద్ద జీతాలపై ఉద్యోగాల్లో కుదురుకొన్న మంత్రులకొడుకుల జాబితాను ప్రభుత్వం తయారుచేసి మా కందిస్తుందా అని అడుగుతున్నాను. అలా కంపెనీలలో పెద్ద ఉద్యోగంలో వున్న ఏ మంత్రి కొడుకునకైనా ఆ ఉద్యోగంచేయడానికి తగిన అర్హతలు లేకపోతే అధికారంలో వున్నప్పుడు నీతి నిజాయితీలతో వ్యవహరించ లేదనేందుకు అదొక రుజువు

గుత్తవ్యాపారాల అండలవారు మతవాదులు కాంగ్రెసు పార్టీలో అనేకులు వున్నారు కేంద్రంలో ఏర్పడబోయే కొత్త మంత్రివర్గంలో అలాంటి వారికి స్థానంలేకుండా శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ జాగ్రత్త వహించాలి"

కేంద్రోద్యోగుల కరువు భత్యం పెంచే సూచన

రెండుమూడు రోజుల్లో నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 26

జీవనవ్యయ ప్రమాణం పెరిగినందువల తక్కువ జీతం వచ్చే కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరువు భత్యం పెంచేవిషయం కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రూఢిగా తెలుస్తున్నది రెండవ వేతనాల కమిషన్ నూతననివేదికను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కరువు భత్యం పెంచనున్నదట

ప్రభుత్వం రెండుమూడు రోజుల్లో ఈ విషయంపై నిర్ణయం తీసుకొంటుందని తెలుస్తున్నది.

రెండవ వేతనాల కమిషన్ నివేదికను అమలు జరుపుతానని కేంద్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. గత 12 నెలలూ వివిధ వర్గాల ధరలగూర్చి 115 పాయింట్లకు మించి సరాసరి 10 పాయింట్లు పెరిగినట్లు కనబడితే, ప్రభుత్వం కరువు భత్యం పెంచే విషయం పునః పరిశీలించవలసి వున్నది.

1960 జనవరి నుండి 1961 అక్టోబరు నాటికి 12 నెలలలో నిత్యావసర సరుకుల 126 పాయింట్లుండేవి

ప్రస్తుతం నెలకు 150 రూపాయలు వచ్చే ఉద్యోగికి 10 రూపాయలు 800 రూపాయలు వచ్చే ఉద్యోగికి 20 రూపాయలు కరువుభత్యం ఇస్తున్నారు.

వాషింగ్టన్ మార్చి 26

శ్రీమతి ఇందిరా గాంధీ నేడు వాషింగ్టన్‌లో అమెరికా అధ్యక్షుడు కెన్నెడీని కలుసుకొని మాట్లాడింది.

అమెరికాలో కొన్ని ఉపన్యాసాలిచ్చేందుకు ఈమె ప్రస్తుతం పర్యటిస్తూవుంది.

ఐ. జి. నారాయణన్ ఆకస్మిక మరణం

జెనీవా నిరాయుధీకరణ సమావేశంలో ఐ. రా. స. ప్రతినిధి

జెనీవా, మార్చి 26

జెనీవానిరాయుధీకరణ సమావేశంలో ఐ. రా. స. ప్రతినిధిగా పాల్గొంటూవచ్చిన జి. నారాయణన్ గత రాత్రి గుండెజబ్బువల్ల జనీవాయందు విదేశీ అధికారులు ప్రకటించారు

ఈ వేళ జరుగనున్నదని 17 దేశాల నిరాయుధీకరణ సమావేశాలన్నిటినీ, వారి మరణానికి సంతాప సూచకంగా వాయిదా వేశారు.

టి.జి. నారాయణన్ నిరాయుధీకరణ సమస్యలపై విదేశ ప్రధాన కార్యదర్శి ప్రత్యేక సలహాదారుడు కూడా. ఆయన వయస్సు 51 సంవత్సరాలు

చాలకాలం పాత్రికేయుడుగా పనిచేశారు అణ్వస్త్ర పరీక్షల విషయమై 1958 అక్టోబరు 31 వ తేదీ నుండి ఇటీవలివరకూ జెనీవాలో బ్రిటన్, అమెరికా, సమస్యలమధ్య అధికార సంప్రతింపులలో కూడా ఆయన విదేశ ప్రధాన కార్యదర్శి ప్రతినిధిగా పాల్గొన్నారు

ఈ సమస్య మరణానికి సంతాపం తెలిపేందుకు నేడు కొద్దిసేపు జరిగిన 17 దేశాల సమావేశంలో ప్రసంగిస్తూ సోవియట్ ప్రభుత్వం వీరి మరణానికి గాఢ సంతాపం తెలుపుతున్నదని సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో అన్నారు. ఆయన కుటుంబానికీ, భారతప్రభుత్వానికీ సానుభూతి అందజేశారు.

అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్ మాట్లాడుతూ తన సహచరుడు గా, మిత్రుడుగా పేర్కొన్నారు. ఆయన చాలా సమర్థుడనీ, ఉత్తమవ్యక్తిత్వంగల వ్యక్తి అనీ ప్రశంసించారు

నారాయణన్ మరణం తన మనస్సుకు కలిగించిందని బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోమ్ అన్నారు

శ్రీ నారాయణన్ భౌతిక కాయం

భారతదేశానికి రాక

జెనీవా, మార్చి 26

గుండెపోటువల్ల ఆకస్మికంగా మృతిచెందిన "జెనీవా నిరాయుధీకరణ సమావేశంలో భారత ప్రతినిధి, భారత కార్యదర్శికి నిరాయుధీకరణ సమస్యలపై ప్రత్యేక సలహాదారు అయిన" శ్రీ టి. జి. నారాయణన్ భౌతిక కాయం భారతదేశానికి తీసుకొనిరాబడుతుంది.

కేవ్రు జెనీవా విమానాశ్రయంలో సంతాప సభ జరిపేటట్లు ఏర్పాటు చేశారు అక్కడ విదేశ ప్రతినిధులు ఆయనకు శ్రద్ధాంజలి సమర్పిస్తారు.

బెర్లిన్ సమస్యపై రస్క్, గ్రోమికో చర్చలు

జెనీవా, మార్చి 26

సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో, అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్ లు ఈ వేళ జెనీవాలో ప్రత్యేకంగా సమావేశమై బెర్లిన్ సమస్యను గురించి చర్చించారు.

తూర్పు జర్మనీ భూభాగం మీదుగా పశ్చిమ బెర్లిన్‌కు పోయే మార్గాల విషయమై ఏర్పడిన వివాదాలు పశ్చిమ బెర్లిన్‌కు రిమ్ లో డానికి అంతర్జాతీయ సమస్యగా పరిణమించాయి

తూర్పు జర్మనీ అధ్యక్షుడు వాల్టర్ ఉల్బ్రిక్ట్ ప్రతిపాదించిన తరువాత, వీరిద్దరూ ప్రత్యేకంగా సమావేశమవడం ఇదే తొలిసారి

అమెరికా సోవియట్ అధికారులు ఇంతకుముందు సమావేశమై చర్చలు జరిపారు. కానీ అభివృద్ధి ఏమీలేదని పశ్చిమ రాజ్యాలవారు అంటున్నారు.

పైంచి ఫాసిస్టు నాయకుడు జోసెఫ్ అరెస్టు : ఓరాన్ నుండి పారిస్ జైలుకు మార్పు

పారిస్, మార్చి 26

సమస్య ప్రేరేపించి ఫాసిస్టువాదుల పంథా ముఖ్యనాయకులలో రెండవ వాడయిన మాజీ జనరల్ ఎడ్మండ్ జోహాన్ ప్రేరేపించి పనిచేశారనబడుతున్న ఆల్జీర్స్‌లోని ఓరాన్ నగరంలో గతరాత్రి అరెస్టు చేశారు. మాజీ జనరల్ రావులేసిలాన్ తరువాత ఫాసిస్టు సంస్థనాయకులలో ఈయనే ముఖ్యుడు.

ఈయనను ఈవేళ ఉదయం పారిస్‌లోని సాంటే జైలుకు మార్చారు

1961 ఏప్రిల్‌లో డిగోల్ పై జరిగిన సైనిక తిరుగుబాటు నాయకులలో ఈయన ఒకరు ఓరాన్ నగర మధ్య ప్రదేశంలోని, ఫాసిస్టు స్థావరంలో, చాల తీవ్రమయిన పోరాటం తరువాతనే ఈయన పట్టుబడ్డారు

ఈయనతో పాటు మాజీ మేజర్ గామెలిన్, ఒక స్త్రీతో సహా మరి ముగ్గురుకూడా అరెస్టు అయ్యారు

వీరిని అరెస్టుచేసి ఓరాన్‌లో ఒక సైనిక బారకాసులో ఉంచారు

వీరిని విచారించుటకోసం ఫాసిస్టులు ఆ బారకాసులపై దాడిచేశారు. ఆ సందర్భంలో కూడా తీవ్రమైన పోరాటం జరిగింది. ఫ్రెంచి సామాన్య పోలీసు దళాధికారి ఒకరు చనిపోయారు. ఒక సాధారణ సైనికోద్యోగి గాయపడటం 18 మంది గాయపడ్డారు

జోహాన్ తూటుపేలు చేసుకొని కొంపాస్టోల్ లోయలలో ఉన్నాడని గతరాత్రి కాలు పేరు అయిన తరువాతగాని, అతనిని గుర్తుపట్టడం జరగలేదని ఫ్రెంచి ప్రభుత్వోద్యోగులు తెలిపారు

నిరుడు ఏప్రిల్‌లో జరిగిన తిరుగుబాటులో పాల్గొన్నందుకే ఈయనపై మరణశిక్షవుంది అయినప్పటికీకూడా, ఆయనపై ఇప్పుడు తిరిగి విచారణజరుగుతుంది

ఈ సామ్య ఫాసిస్టు సంస్థకు ఇప్పుడు మిగిలిన ముఖ్యనాయకులు రావుల్ సిలాన్ పాల్ గార్సెలు

టి. జి. నారాయణన్ ఆకస్మిక మరణం

జెనీవా నిరాయుధీకరణ సమావేశంలో ఐ. రా. స. ప్రతినిధి

జెనీవా, మార్చి 26

జెనీవానిరాయుధీకరణ సమావేశంలో ఐ. రా. స. ప్రతినిధిగా పాల్గొంటూవచ్చిన టి. జి. నారాయణన్ గత రాత్రి గుండెజబ్బువల్ల జనీవాయందు విదేశీ అధికారులు ప్రకటించారు

ఈవేళ జరుగనున్నదని 17 దేశాల నిరాయుధీకరణ సమావేశాలన్నిటినీ, వారి మరణానికి సంతాప సూచకంగా వాయిదా వేశారు.

టి.జి. నారాయణన్ నిరాయుధీకరణ సమస్యలపై విదేశ ప్రధాన కార్యదర్శి ప్రత్యేక సలహాదారుడు కూడా. ఆయన వయస్సు 51 సంవత్సరాలు

"మొదటి దఫా శాంతికి కారణ ప్రభుత్వాలు శాంతి కాలంలోకూలవు ఇతర మార్గాలన్నీ వినియోగించి చూడాలి. అంతర్జాతీయ ఒడంబడికల ప్రకారం జమ్మూ కాశ్మీరులో వున్న యుద్ధ విరమణరేఖ కాదులకు ఫిర్యాదు చేశాము ఒకవేళ కాశ్మీరు మన సీమా తీవ్ర మరణ శాంతి లేదంటే సమస్య తేలిపోతుంది. అతిక్రమణ పాకిస్తాన్ చేసివుంటే ఏం జరుగుతుందో నేను ఇప్పుడు చెప్పలేను. ఆ విషయం విచారణ చేయాల్సి వుంటుంది" అని శ్రీ మీనన్ అన్నారు.

శ్రీ తారాఖ్ అమెరికా ఇచ్చిన విమానాలను పాకిస్తాన్ భారతదేశానికి వ్యతిరేకంగా వుపయోగిస్తుందని అమెరికా ప్రభుత్వం అన్నదనీ దాని మరి అమెరికా ప్రభుత్వానికి నివేదన తెలిపారా?

శ్రీ మీనన్: అమెరికా అన్నదేమిటో మనకు తెలుసు, ప్రపంచానికి తెలుసు ఈ విమానాలు అమెరికాలో ఉత్పత్తి చేసుకున్నాయి, పాకిస్తాన్ విమానదళం ఆధీనంలో వున్నాయి వారు మన ఆకాశ సీమను అతిక్రమించారు. అది పాకిస్తాన్ విమానమన్నదాంట్లో అనుమానంలేదు కాబట్టే మనం నివేదన తెలియజేశాము

హాలెండుతో చర్చలనుండి ఇండొనీషియా ప్రతినిధి

ఉపసంహరణ: సోకర్నో నిర్ణయం

జకార్తా మార్చి 26

ప్రస్తుతం వాషింగ్టన్ సమీపంలో జరుగుతున్న డచ్ - ఇండోనీషియా రహస్య సంప్రతింపులనుండి తమ ప్రతినిధులను ఉపసంహరించుకోవాలని ఇండోనీషియా అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో నిశ్చయించాడని నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది

డచ్ (హాలెండు) ఆక్రమణలో వున్న పశ్చిమ ఇరియన్ సమస్యా పరిష్కారానికి అమెరికా సలహాపై ఈ రహస్య సంప్రతింపులు ఇటీవల ప్రారంభమయిన విషయం పాఠకులకు తెలిసినదే అమెరికాకూడా "తటస్థ" మధ్యవర్తిగా ఈ చర్చలలో పాల్గొంటూంది

(ఈ వార్తను క్లుప్తంగా నిన్న ఇచ్చాము-సం.)

సోవియట్‌లోని ఇండొనీషియా రాయబారి ఆదమ్ మాలిక్, ఇండోనీషియా ప్రతినిధిగా ఈ చర్చలలో పాల్గొంటున్నారు

చర్చలలో ఇంకెవరకు ఎటువంటి అభివృద్ధి కనబడలేదు.

ఇండోనీషియా ప్రభుత్వం తన ప్రతినిధి ఉపసంహరించుకొంటున్నప్పటికీ సంప్రతింపులకు ఇక అవకాశంలేనట్లు భావించకూడదని, డచ్ ప్రభుత్వం ఇప్పుడు ఏమి చర్యతీసుకుంటుందో వేచిచూడవలసి వస్తుంది. పశ్చిమ ఇరియన్ విషయంలో సర్వసేనాని మేజర్ జనరల్ అహ్మద్ యానీ పత్రికా విలేకరులతో అన్నారు.

ఇండోనీషియా ప్రతినిధి వాషింగ్టన్ నుండి జకార్తా తిరిగివచ్చారు

ఈయనను తిరిగి వాషింగ్టన్ పంపే ఉద్దేశం, అధ్యక్షులు సోకర్నోకు లేదని మేజర్ జనరల్ యానీ తెలిపారు మాలిక్‌తో మాట్లాడి సైనికశాఖతో సంప్రతించినతరువాతనే సోకర్నో ఈ నిర్ణయం చేశాడు.

పశ్చిమ ఇరియన్ కోసం సమావేశంలో చదివి యున్న వాదనలకూ, ఇండోనీషియా యుద్ధ విమానాలకూ ఇటీవల జరిగిన సంఘర్షణను గురించి సైనికశాఖ త్వరలోనే ఒక ప్రకటన చేయనుందని ఆయన తెలిపారు.

పశ్చిమ ఇరియన్‌కి పడమట దీవిపై ఇండోనీషియా పలంట్లోదిగారని కూడా ఆయన తెలిపారు.

రాజభరణాలను నిలిపివేయాలి

శ్రీ భూపేష్ డిమాండు

న్యూఢిల్లీ, మార్చి 26

ప్రభుత్వం తమకు చెల్లిస్తూన్న రాజభరణాలను, మాజీ సంస్థానాధీశులలో కొందరు దేశంలో పచ్చి అభివృద్ధి నిరోధక రాజకీయ శక్తులను పెంచడానికి దుర్వినియోగం చేస్తున్నారని నేడు రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్త అన్నారు అందుచేత రాజభరణాలను ఆపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

అమెరికానుండి రు. 250 కోట్లఅప్పు

ఒడంబడికపై సంతకాలు

న్యూఢిల్లీ, మార్చి 26

భారత దేశానికి 256 కోట్ల 80 లక్షల రూపాయలు అమెరికా అప్పును గురించి ఉభయ దేశాలకు కుదిరిన ఒడంబడికపై ఈవేళ సంతకాలు జరిగాయి. అభివృద్ధి పథకాల నిర్మాణంకోసం ఈ అప్పును వినియోగిస్తారట

1960 మే లో అమెరికా పి. యల్. 480 కింద భారతదేశానికి పంపే వ్యవసాయ సరకులను అమ్ముకోవడం ద్వారా భారత ప్రభుత్వం ఈ అప్పు మొత్తాన్ని సమకూర్చుతోందని.

మొదటనుండి భారంతగ్గేశం పొందిన అప్పులన్నిటిలోకి ఇది చౌకదట

న్యూఢిల్లీ, మార్చి 26

మైసూరు మంత్రివర్గ నిర్మాణ సమస్యలో ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప హాలిచ్చి తోడ్పడడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి హైదరాబాద్ నుండి బెంగుళూరుకు త్వరలోనే వెడతారు.

శ్రీ నిజలింగప్ప ప్రధాని నెహ్రూ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో సంభాషణలు జరిపిన తరువాత ప్రత్యేకంగా మాట్లాడుతూ ఈ విషయం విల్లడించారు

కుష్ఠువులడెక్టరుగారిరాక!!!

మా డాక్టరుగారగు

వైద్యశ్రీ గ్రంథి రఘురామగుప్తగారు

యీ క్రింద వివరింపబడిన విధముగా పర్యటించెదరు

29—3 62 గురువారము మధ్యాహ్నం 15 (తలా మునసబోడ్డు ఎదురుగా). నిజయవకరం

31—3—62 శనివారము తమ వి. వి. రెడ్డిగారి పత్రం రిజిస్టేషన్ సమీపములో). జడంపురి.

2—4—62 సోమవారము సమయము తుల్ల పోమరాజుగారి సత్రము వద్ద.

6-4-62 శుక్రవారము
7-4-62 శనివారము
హుం నెం 17, శంకర్ షేరీ పోలీస్ అప్పల్‌గండ (గాంధీనగర్, ఉమర్ దగ్గర), హైదరాబాద్

9—4—62 సోమవారము హుం నెం 5 యాసిన్ బాల్డింగ్ హనుమకొండ, వరంగల్.

11 4—62 బుధవారము
సి కె. బిల్డింగ్స్ ధర్మశాల రైల్వేస్టేషన్‌వద్ద, రాయదుర్గ

14—4—62 శనివారము
రాయల్ రిజెరింగ్ రూమ్స్, అనంతపురం.

కుష్ఠు బొర్రి మేహమచ్చలు మేహ పొడలు మేహ గ్రంధులు వుపదంశము, ఎక్జిమా, పుండ్లు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా ఉబ్బసము, టి బి డయబిటిస్ (మధుమేహ వ్యాధి). సుఖవ్యాధులు క్యాన్సర్ సమస్త మొండి వ్యాధులకు సలహాలు, మందులు ఇవ్వబడును. శేషాగులు కోరికపై ఉచితముగా పంపబడును.

డాక్టరుగారితో సంప్రతించుటకు రుసుము రు. 5-00 లు పాత రోగులకు సలహా ఉచితము.

గమనిక: డాక్టరుగారి వెంట మందులుండును మందులు సరిగా గోదువారు డాక్టరుగారికి పూర్తిమొత్తము చెల్లించి తీసుకొనవచ్చును వైద్యమునకు అర్థిచ్చువారు డాక్టరుగారికి కనీసము రూ 20 లు అడ్వాన్సుగా చెల్లించిన మిగతా పైకమునకు మందులు కంపెనీ నుండి వి.పి.గా పంపబడును

మార్కాపురం, కర్నూలు జిల్లా
ఫోన్: 22

ఇట్లు,
మేనేజరు,
అమరజ్యోతి ప్రొడక్ట్స్
గ్రామ్స్ లిమిటెడ్

భారత ఆకాశంలో పాకిస్తాన్ విమానం

లోక్‌సభలో పలువురి ప్రశ్నలకు శ్రీ మీనన్ జవాబు

న్యూఢిల్లీ, మార్చి 26

"పోయిన సంవత్సరం డిసెంబరు 11 వ తేదీన రణబీర్ సింగ్‌పురా వద్ద భారత భూభాగంలోకి పాకిస్తాన్ విమానం చొచ్చుకు వచ్చిందని కాశ్మీర్‌లోని విశాఖ సైనిక పర్యవేక్షకులకు తెలియజేశాము అని శ్రీ కృష్ణమీనన్ నేడు లోక్ సభలో అన్నారు.

మనం చేసిన నిర్యాదుపై జరిగిన విచారణ నివేదిక ఇంతవరకు మనకు అందలేదని గౌరవనీయులు మంత్రి ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు. ఈ విమానం నీగూల కోటనుండి ఆమ్మూ ప్రాంతంపై పుగా పయనించింది

అది అమెరికావారు తయారుచేసి పాకిస్తాన్‌కు ఇచ్చిన విమానమా అని అడుగగా శ్రీ మీనన్, "మనకు ఆ విషయం ఏ రకమయినదో తెలుసు, కాని గుర్తులను చూడలేక పోయాం" అన్నారు.

"ఎందుకు ఆ విమానాన్ని కాల్చివేయలేదు మూడు సంవత్సరాల క్రితం మన గగనతలాన్ని కూల్చడానికి వారు నాలుగు ముమ్మారు ప్రయత్నించారు" అని చాలమంది సభ్యులనడిగారు" అని శ్రీ మీనన్ అన్నారు.

"మొదటి దఫా శాంతికి కారణ ప్రభుత్వాలు శాంతి కాలంలోకూలవు ఇతర మార్గాలన్నీ వినియోగించి చూడాలి. అంతర్జాతీయ

రేడియో

గురువారం, మార్చి 29
ఈ 1884 చైత్ర 8

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-55 ప్రసార విశేషాలు 7-0 తెలుగు, 7-15 సంగీత శిక్షణ; 7-30 నాదస్వరం; 8-0 ఆం వా; 8-15 హిందీ వా; 8-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు (హిందీ); 1-0 నాదస్వరం; 1-30 రేడియో కళాశాల; 1-50 తె. వా. 2-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వార్తలు. 6-15 గ్రామస్థులకు; 7-0 తె వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హిం ఎ. పలె, 7-45 సంగీత కచేరీ (మరి); 8-30 ఫిల్మ్‌సుందిరిలే, 8-40 లలిత సంగీతం; 9-0 ఆం వా, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 మువ్వ [సంగీత రూపకం] రచన, కరుణశ్రీ; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాత, 6-55 కార్యక్రమవివరణ 7-0 తె వా 7-15 సంగీత శిక్షణ (వి. 6), 7-30 విజయవాడపలె; 8-0 ఆం వా; 8-15 హిం; వా; 8-30 సంగీత పరిచయం; 8-45 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-0 శ్రీలత [ఉర్దూ], 1-30 విజయవాడ పలె, 1-50 తె. వా 2-0 హిం బి పలె, 2-10 ఉ వా; 2-20 హిం. బి. పలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వా 6-15 మహాకోతేకు; 7-0 తె వా 7-15 కిలం-ఇ-మేరీ; 7-30 రామ్ విశాస కేదిక [ప్రసంగం], 7-45 మధుదాస్ నుండిరిలే; 8-30 రేడియో న్యూస్‌రీల్; 8-40 విశాఖ సంగీతం, 8-45 భజనలు, తుమ్రీ; 8-55 ఢిల్లీ నుండి రిలే, 9-0 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 వీణ; 10-0 వేణువు; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

60.12 మీ (4990 కిలోసై)

ఉదయం 6-30 హిం. ఎ పలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (7120 కిలోసై)

6-0 హిం. ఎ. పలె, 6-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం 12-30 హిం ఎ; పలె; 1-0 వీణ; 1-30 హిం. ఎ. పలె; 2-0 వీణ; 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ 4990 కిలోసై)

సాయంత్రం 6-0 హిం ఎ పలె, 6-15 గ్రామస్థులకు; 7-0 తె వా, 7-15 గ్రామస్థులకు, 7-30 హిం ఎ. పలె, 9-0 ఆం. వా; 9-15 రవీంద్రుని గీతాలు; 9-30 హిం. ఎ. పలె; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
49.80 మీ (6085 కిలోసై)

ఉదయం. 6-45 సు. ఎ పలె 7-0 తె వా 7-15 సంగీతమంజరి; 7.30 సు. ఎ పలె, 8-0 ఆం వార్తలు, 8-1 ప్రసార సమాప్తి

211.3 మీ (1420 కిలోసై
41.32 మీ (7260 కిలోసై)

మధ్యాహ్నం: 12-0 కార్మికులకు [తమిళం] (తె 6); 12-30 ప్రసార సమాప్తి.

1-0 కదంబం, 1-30 ఆం వా; 1-40 గీతమంజరి; 1-50 తె. వా 2-0 మురళీగీతం, 2-10 సు ఎ పలె, 2-30 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-0 ఆం వా; 6-5 సు. ఎ. పలె; 6-15 కార్యక్రమ వివరణ [తమిళం] 6-20 ముదికొండాన్ ఆర్. వి. రాజేశ్వరి; 7-0 తె వా; 7-15 వీణ, గోటు వాద్యం; 7-45 రామ. తారం పలవి; 8-0 [కోతలు కోరిన పాటలు; 9-0 ఆం వా. 9-15 అంగ్లము; 9-25 వాద్యసంగీతం; 9-30 సంగీతామృతం; 10-30 ప్రసార సమాప్తి.

భారతదేశానికి పాకిస్తాన్ బొగ్గు

ప్రతినెలా 10 వేల టన్నులకు ఒప్పందం కుదరనున్నదని పాక్ మంత్రి వెల్లడి

రావల్పిండి, మార్చి 26

ప్రతినెలా పదివేల టన్నుల బొగ్గును భారతదేశానికి తరలించేందుకు ఎగుమతి చేస్తుందని పాకిస్తాన్ ఇంధనశాఖామంత్రి భుట్టోను తెలియజేశారు.

ఇందుకు సంబంధించిన ఒప్పందం తుదిరూపం తీసుకోనున్నదనీ, అది వచ్చే నెలలో ఉభయదేశాల మధ్య చేసుకోనున్న వ్యాపార ఒడంబడికలో ఒకభాగంగా ఉంటుందనీ మంత్రి భుట్టో తెలిపారు.

ఈ బొగ్గును పంబాబు రాష్ట్రం ఉపయోగించుకొంటుంది

భుట్టో కాశ్మీర్ వ్యవహారాలనుకూడ నిర్వహించే మంత్రి. కాశ్మీర్ సమస్యను పరిష్కరించడానికి విరాస భద్రతా సంఘం వచ్చేనెలలో సమావేశమౌతుందన్నారు సంఘసభ్యుల సహాయాన్ని తెచ్చుకొనడానికి పాకిస్తాన్ ప్రయత్నించుతున్నదనికూడ భుట్టో చెప్పారు.

దలైలామా

న్యూఢిల్లీ, మార్చి 26

దలైలామా ఈరోజు మధ్యాహ్నం రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్‌ను రక్షణ శాఖవారి కార్యాలయంలో కలుసుకున్నారు శ్రీ దలైలామా రక్షణమంత్రి వద్ద అరగంటసేపు వున్నారు.

కృష్ణన్ - నీల్ ఫ్రేజరు టెన్నిస్ పోటీ



విజయవాడ ఉంఖానాక్లబ్బులో మార్చి 25 న, ఇండియా నెంబరు 1 కృష్ణన్, 1960 వింబుల్డన్ ఛాంపియన్ నీల్ ఫ్రేజరులకు మధ్య జరిగిన టెన్నిస్‌పోటీ ఆటముందు కృష్ణన్, ఫ్రేజరులు కరచాలనం చేస్తున్న దృశ్యం

శ్రీవంకా ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

ఉన్నాడు అందుచేత జిల్లాలోయిచ్చిన గ్రాంటులలో అధికభాగం ఆ బ్లాకుకు పోవడం యాదృచ్ఛికంకాదు. కేవలం అంత ఆర్థిక పక్షపాతానికి ఈ బ్లాకును ఉదాహరణగా చెప్పవచ్చు

మంత్రుల అక్రమార్జనపై విచారణ జరుపుతారా?

ఎన్నికల సమయంలో బాధ్యులైన అనేక మంది కాంగ్రెస్ వాదులు కొందరు మంత్రులపైన, కాంగ్రెసు నాయకులపైన వారు చాలా లక్షల డబ్బు అక్రమంగా ఆర్జించినట్లు బహు తీవ్రమైన ఆరోపణలు చేశారు

కొంతకాలం ఇదేసభలో కూడా ఇటువంటి ఆరోపణలు చేయడం జరిగింది ఈ ఆరోపణ నురజువు చేయడానికి న్యాయవిచారణ జరిపితే సంతర్పణంగా సమాధానపరిచిందడానికి తాము సిద్ధంగా ఉన్నామని పశ్చిమ గోదావరి జిల్లా కమ్యూనిస్టుపార్టీ వాగ్దానం చేసిందికూడా ఇటువంటి విచారణ జరిపినప్పుడే ప్రభుత్వం పరిపాలనలో నిజాయితీగా ఉన్నట్లు ప్రజలు విశ్వసించడానికి వీలవుతుంది

తణుకు పంచదార ఫ్యాక్టరీ ఉదంతం

ఎన్నికలలో తణుకు పంచదార ఫ్యాక్టరీ చాలాగొప్పపాత్రనిర్వహించింది. ఈ పంచదార ఫ్యాక్టరీ చేయుకు పర్మిట్లు కాంగ్రెసుకు ఓటు చేయనివారికి నిరాకరించబడినాయి. ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు కాంగ్రెసు ప్రచారానికి నిర్బంధంగా పంపించబడ్డారు లేకపోతే పనులలోనుంచి వూడబెరుకుతామన్నారు. కొంతమందిని బర్తరఫ్ చేశారుకూడా

గోదావరి ఆనకట్ట తలుపులు

ఆ తరువాత శ్రీ వంకా సత్యనారాయణ ఈ బడ్జెట్ ప్రతిపాదనలలో ఉభయ గోదావరి జిల్లాలకు ఉదేశపూర్వకంగా అన్యాయం చేస్తున్నట్లు కనపడుతుందన్నారు దాళ్వాపంట తరుణంలో వేలాది ఎకరాలకు నీరు అందనందేనని నీరులేక పైరులు ఎండిపోతున్నాయనీ అన్నారు. గోదావరి ఆనకట్ట తలుపుల ఎత్తు చేస్తామనీ అప్పుడు దాళ్వాపంటకు నీరివ్వగలతి ఉండదని మంత్రులు కబురు మాత్రమే చెబుతూ వచ్చారు. కాని ఈ బడ్జెట్‌లో చూస్తే అందుకు ఏమీ కేటాయించలేదు

హరిజనులు, ఇతర వెనుకబడిన జాతులవారి పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నది సోవియట్ రాజ్యాలలో ఇట్టివారి అభివృద్ధికి ప్రథమస్థానం యివ్వాలి కాని, బడ్జెట్ చూస్తే వారికట్టి ఎట్టి శ్రద్ధ తీసుకున్నట్లు కనబడలేదు. హరిజనుల కు, పెద్దలు జాతులకు, వెనుకబడిన తెగలవారికి రు 17 లక్షలు మాత్రమే కేటాయించారు.

తణుకు తాలూకా ఆరవల్లి గ్రామంలో 60 సెంట భూమిని 1958 లో హరిజనుల యిళ్ళస్థలాల కోసం కేటాయించారు

కాగా, ఆ భూమిని స్వాధీన పరచుకోడానికి ఇంతవరకు డబ్బు మంజూరు చేయలేదు. భూమి స్వాధీనం ఇట్లాన్ని తెగు విధంగా పరిరించితే నేతప్ప హరిజనుల యిళ్ళ స్థలాలకు భూమిని త్వరితంగా స్వాధీన పరచుకోవడం సాధ్యం కాదు"

శ్రీ వంకా సత్యనారాయణ తన ప్రసంగాన్ని ముగించుతూ పరిపాలనలో ఆర్థికపక్షపాతాన్నీ, బంధుప్రీతిని నిర్మూలించితేనే తప్ప ముఖ్యమంత్రి చేసే హామీలను ఎట్టి ప్రయోజనం ఉండదని అన్నారు.

శాస్త్ర విజ్ఞానం రంగంలో అత్యంత త్వరలో పెంపొందవలసి ఉన్నదని ముదాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ యమ్ రామచంద్రయ్యర్ అన్నారు.

పాకిస్తాన్‌కు భారత ప్రభుత్వం హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 26

"కర్నాఫులీడాం వలన మనభారత దేశానికి వచ్చే నష్టాన్ని అంచనాలు వేసి నష్టపరిహారం సమస్య తేలకముందు పని ప్రారంభించినట్లయితే, మనం లుగా చెల్లించవలసిన సొమ్ముతోపాటు అపరాధం క్రిందకూడా సొమ్ము చెల్లించవలసివస్తుందని పాకిస్తాన్ ప్రభుత్వానికి హెచ్చరిక చేయటం జరిగింది" అని నేడు రాజ్యసభలో శ్రీ జైశుక్లాల్ హాథీ ఒక లిఖితపూర్వక సమాధానంలో శ్రీ బైరాగి ద్వివేదికి తెలియజేశారు.

ఫిబ్రవరి తొలి తేదీ భారతప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వానికి ఒక పత్రం పంపింది అందులో కర్నాఫులీ ఆనకట్ట వలన భారతదేశంలో మునిగిపోయే భాగాలను వెంటనే సర్వేచేసి, నష్టపరిహార సమస్యను తేల్చకపోయినట్లయితే యీ సమస్యపై భారతప్రభుత్వం పునరాలోచనకు పూనుకుంటుంది. ఈ ప్రాజెక్టుయొక్క ఒకభాగానికి గాని, లేక మొత్తానికి గాని అభ్యంతరం పెట్టే హక్కును తాను వుంచుకుంటుంది" అని ఆ పత్రంలో వున్నదని శ్రీహాథీ అన్నారు.

తిగిలో పాకిస్తాన్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రారంభించినట్లు వార్తలు వస్తున్న కారణంగా గతివారం మరొక నిరసన తెలియజేయడం జరిగింది.

అమెరికాకు ఆర్థిక సంక్షోభ ప్రమాదం

ముందుజాగ్రత్తగా నిరుద్యోగ ప్రాంతాల్లో పబ్లిక్ వర్క్స్ ప్రారంభించాలని కెన్నెడీ సూచన

వాషింగ్టన్, మార్చి 26

నిరుద్యోగం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఖర్చు పెట్టేందుకు గాను, భవిష్యత్తులో వచ్చే ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకోనేందుకు 60 కోట్ల డాలర్లు (300 కోట్లరూపాయలు) మేర పబ్లిక్ వర్క్స్ కార్యక్రమాన్ని అంగీకరించవలసిందిగా అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నేడు కాంగ్రెసును (పార్లమెంటు) కోరారు.

ఆర్థిక సంక్షోభం ఎక్కడ ప్రారంభిమౌతుందో అక్కడ పెట్టుబడి అవసరంగా పెట్టేందుకు 200 కోట్ల డాలర్లు (1000 కోట్ల రూపాయలు) మంజూరు చేయాలనీ శాసనం చేయవలసిందిగాకూడ కెన్నెడీ కోరారు.

ఆ విధంగా ఆర్థిక సంక్షోభం ఎక్కడ ప్రారంభిమైతే అక్కడ ఆ డబ్బు ఖర్చు పెట్టవలసివస్తే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆర్థిక సంక్షోభాలు రావని కెన్నెడీ తెలియజేశారు.

ఆల్జీర్స్‌లో ఫ్రెంచి సైనికుల కాల్పులు

50 మంది ఫాసిసులవధ

ఆల్జీర్స్, మార్చి 26

ఆల్జీర్స్‌నగరం మధ్యభాగంలో ప్రదర్శనలు జరుగుతున్న ఫాసిస్టుల గుంపుమీద ఫ్రెంచిసైనికులు మరుగుపాకి కాల్పులు ముమ్మరంగా సాగించారు. దానివల్ల 50 మంది ఫాసిసులు మరణించారు మరో 186 మంది బాగా గాయపడ్డారు ఫాసిస్టులు మూడురంగుల జండాను ధరించి రహస్య ఫాసిసు సైనిక సంస్థ అనుకూలనినాదాలు నినదించుకొంటూ ప్రదర్శన జరుపుతున్నారు.

రక్షణకు ఫ్రెంచిసైన్యంలోఉన్న ముస్లింలు కారణమని యూరోపియన్లు నిందవేశారు.

మరో ఘటనలో ఆల్జీర్స్‌లో పన్నెండుమంది ముస్లింలు, మరో ఇద్దరు యూరోపియన్లు మరణించారు.

కాల్పులు అయిపోయినతర్వాత నగరం మధ్యభాగంలో పోలీసులు కాపలా ఉంటున్నారు.

ఫాసిసుసంస్థచే ఆరుగురి బలి

ఎయిన్‌టి మేబెంట్ వద్ద ముస్లింల సమూహంపై నేడు రహస్య సైనిక సంస్థకు చెందిన కొంతమంది సైనికులు కాల్పులు సాగించినందువల్ల ఆరుగురు మరణించారు. మరో 11 మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఈ పట్టణం సైనిక సంస్థకు బలమైన కేంద్రమైన ఓరాన్‌కు 60 కిలోమీటర్ల దూరంలో వున్నది.

మరికొన్ని బాంబులు దాడులుచేసి మరో ఐదుగురు ముస్లింలను ఫాసిస్టు సైనిక సంస్థ ముఠా హత్య చేసింది.

కేంద్ర పాలిత ప్రాంతాల పరిపాలనపై నివేదిక

న్యూఢిల్లీ, మార్చి 26

కేంద్ర పాలిత ప్రాంతాలలోని పరిపాలనా విధానాలను విచారిస్తున్న కమిటీవారు వచ్చే సెలాఖరులోగా తమ రిపోర్టునుఅందించుతారు అని శ్రీదాతార్ నేడు లోక్ సభలో అన్నారు ఈ కమిటీ కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ.కె సేన్ ఆధ్వర్యాన పనిచేస్తున్నది. కేంద్ర పాలిత ప్రాంతాలకు బాధ్యతాయుత ప్రభుత్వాన్ని స్థాపించే అన్న ప్రశ్నకు జవాబుగా శ్రీ దాతార్ ఈవిషయాన్ని తెలియజేశారు.

జెనీవా చర్చల ప్రతిష్టంభన

అంతర్జాతీయ పర్యవేక్షణకు రష్యా అంగీకరించకపోవడమే కారణమని రస్క్ వాదన

జెనీవా, మార్చి 2

అణ్వస్త్ర పరీక్షలపై నిషేధం విధించడాన్ని కుదుర్చుకోనేందుకు ఆవచరిమిన అంతర్జాతీయ పర్యవేక్షణకు సంబంధించి అమెరికా-రష్యాల భేదాభిప్రాయాలు తగ్గిందడంలో విజయం కలుగలేదని అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ నేడిక్కడన్నారు

టెలివిజన్ గోష్ఠిలో ప్రసంగిస్తూ డీన్‌రస్క్ ఇలా అన్నారు:

"అంతర్జాతీయ పర్యవేక్షణను ఏ రూపంలో కూడా అంగీకరించడానికి సోవియట్ యూనియన్ సిద్ధంగాలేదు. అందువలనే జెనీవా నిరాయుధీకరణ చర్చలు ప్రతిష్టంభనలో పడ్డాయి.

ఈ అంశంపైన సోవియట్ యూనియన్‌కు అమెరికా అనేక ప్రతిపాదనలు చేసింది. కాని అత్యంత తక్కువ స్థాయిలో పర్యవేక్షణకుగాను ప్రతిపాదనను కూడ సోవియట్ నిరాకరించుతున్నది.

సోవియట్‌కు అనుకూలంగా ఉండే అనేక మినహాయింపులు అమెరికా చేసింది. కాని భేదాభిప్రాయాలు తగ్గించడంలో విజయం కలుగలేదు."

లైసెన్సుడు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల సమావేశం

విజయవాడ మార్చి 26

లైసెన్సుడు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల సమావేశం విజయవాడలో ఈనెల 20 వ తేదీ శ్రీ వి. రామానుజయ్యగారి అధ్యక్షతన జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ లైసెన్సింగు బోర్డువారు వైరుమగ్గుకు సర్టిఫికేటు, పర్మిట్లు యింతవరకు యివ్వకపోవడం, గత జనవరిలో జరిగిన సూపరువైజర్ పరీక్షలు వాటి ఫలితాలను గురించి చర్చించారు నిత్యజీవితంలో లేని విషయాలు పరీక్షలో అడగడం పూర్తిగా న్యాయవిరుద్ధమని పరీక్షలో ఉత్తీర్ణులగానివారికి మార్కులు తెలియపర్చకపోవడం చాలా విచిత్రంగా ఉన్నదని అధ్యక్షులు అన్నారు. పరీక్షకు వెళ్ళి వారిలో నూటికి 9 మంది మాత్రం ఉత్తీర్ణులు అయినానడం అత్యంత విచారకరమన్నారు

అధికారులు తిరిగి పరిస్థితిని పరిశీలించి అనుభవంగల కార్మికుల జీవితాన్ని దృష్టిలో ఉంచుకుని రెండో లిస్టు ప్రచురించాలని కోరుతూ సమావేశం లో తీర్మానించారు

నదీజలాల తగాదా

1951 ఒప్పందానికే కట్టుబడిఉండాలని విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 25

నదీజలాల తగాదా విషయంలో తాను 1951 ఒప్పందానికే కట్టుబడి తానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఖచ్చితంగా చెప్పారని అఖిలపక్ష కమిటీ సభ్యుడు శ్రీ భవానీప్రసాద్ నేడో ప్రకటనలో కోరారు.

ఒకరికొకరు నష్టపరచేప్రయత్నం చేయడం ద్వారా, చర్చల ద్వారా ఫలితం ఉండదనే విషయం ముఖ్యమంత్రి గుర్తించాలన్నారు. (వి వి.)

బజారు ధరలు

విజయవాడ మార్చి 27

(విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసరు నుండి)
వ్యవసాయ పంటల టోకు ధరలు (ఒక క్వింటాల్ ధరలు)
(ఒక క్వింటాల్ అనగా 100 కిలోగ్రాములు లేదా 220½ పౌన్లు)

1. ధాన్యము	**మొదటి రకము**	**రెండవ రకము**	
విజయవాడలో సంబర్లు	రు 42-81	అక్కు కు	రు 37-41
గుంటూరులో సన్నాలు	38-00	కుసుమ	36-60
తెనాలిలో 17 నెం. సన్నాలు	37-92	తెనాలిలో కుసుమలు	37-00
నెల్లూరులో మొలకొలుకులు	—	ఎర్రకేసర్లు	—
చిత్తూరులో సంబర్లు	—	పొంబారకము	—
తాడేపల్లిగూడెంలో సన్నక్రిష్ణ కాటుకలు	39-43	అక్కు కు	36-21
నామర్లకోటలో ఫారం	అక్కు కు —	అక్కు కు	37-00
కాకినాడలో సంబర్లు	42-53	అక్కు కు	37-17
ఆముదాలవలసలో సన్నాలు	37-56	"	36-22
పార్వతీపురంలో సన్నాలు	రు. 36-84	"	35-66
గుడివాడలో సంబర్లు	43-00	"	37-38
పాలకొల్లులో సన్నక్రిష్ణ కాటుకలు	46-66	"	36-66
ఏలూరులో కిచ్చిడి	43-78	"	37-27
2 మిల్లు బియ్యము,	**మొదటి రకము**	**రెండవ రకము**	
విజయవాడలో సంబర్లు	రు 63-00	అక్కు కు	రు 56-75
గుంటూరులో సన్నాలు	57-48	కుసుమ	56-08
తెనాలిలో 19 బి సంబరు సన్నాలు	57-64	కుసుమ	56-00
నెల్లూరులో మొలకొలుకులు	76-21	ఎర్రకేసర్లు	60-50
చిత్తూరులో సంబర్లు	70-71	పొంబారకము	67-57
తాడేపల్లిగూడెములో సన్నక్రిష్ణ కాటుకలు	64-32	అక్కు కు	55-84
నామర్లకోట ఫారం	అక్కు కు —	అక్కు కు	56-73
కాకినాడలో సంబర్లు	69-66	అక్కు కు	55-09
పార్వతీపురములో సన్నాలు	57-00	అక్కు కు	55-00
ఆముదాల వలసలో సన్నాలు	60-10	అక్కు కు	57-83
గుడివాడలో సంబర్లు	69-37	అక్కు కు	57-51
పాలకొల్లులో సన్నక్రిష్ణ కాటుకలు	62-66	అక్కు కు	56-00
ఏలూరులో కిచ్చిడి	68-86	అక్కు కు	57-15

3 నార	**అస్సాంబాట**	**మొదటిరకం**	**రెండవరకం**	**మూడవరకం**
విజయవాడలో	రు 58-93	రు. 54-93	రు 50-93
ఆముదాలవలస	55-00	52-81	49-63

4. వేరుశనగ	**కాయలు**	**పప్పు**	**నూనె**
విజయవాడలో	రు. —	రు 93-75	రు. 181-00
గుంటూరులో (తీగకాయ)	62-00	—	178 00
నంద్యాలలో	64-87	85-00	172-00
ఆదోనిలో	59-58	83-87	—
కడపలో	—	—	—
చిత్తూరులో	—	—	—
అనంతపురంలో	—	—	—
విజయనగరంలో	68-82	89-79	187 00
ఆముదాలవలసలో	62-02	91-89	191-71
అద్దంకిలో	68-50	—	—

5 అపరాలు	**కందులు**	**మినుములు**	**పెసలు**	**శనగలు**
విజయవాడలో	రు 83-00	రు 62-00	రు. 50-00	44 50
గుంటూరులో	84-00	65-00	50-00	44-44
రాజమండ్రిలో	81-50	55-50	49-00	48-00
విశాఖపట్నంలో	—	53-76	57-78	48-59
విజయనగరంలో	—	50-56	54-85	47-21
ఆముదాల వలసలో	87-53	46-14	49-31	49-34
పార్వతీపురములో	85-41	53-66	56-10	49-37

6 జీడిపప్పు	**గుండు**	**బదలు**	**ముక్కలు**
అమెరికా కొరకు	48 82	—	—
బేటుపాలెంలో ఇండియన్ రకము	881-86	801-52	281-83

7 పసుపు	**కొమ్ములు**	**దుంపలు**	**కాస్తూరిరకము**	**ఓకూర్పేట**
దుగ్గిరాలలో	108-00	—	109-00	—
కడపలో	108 50	94-11	—	—

8. బెల్లము	**మొదటిరకము**	**రెండవరకము**	**మూడవరకము**
అనకాపల్లిలో	—	—	—
హిందూపురంలో	48-86	36-00	26-40
చిత్తూరులో	—	—	—

9 పుగాకు	**నాటురకము**	
విజయవాడలో	రు 228-00	గుంటూరులో క 1 రు 810-00
		క 2 250-00

10 నెయ్యి	గుంటూరులో	రు 510 00

11 ఉలిపాయలు	**బళ్ళారిరకము**	**నాటురకము**
తాడేపల్లి గూడెంలో	9-90	17-60
హిందూపురంలో	11-68	12-56
కడపలో	9-50	—

12 జొన్నలు	తెల్లరకం	అనంతపురంలో —	నంద్యాలలో —
	పచ్చరకము	" —	87-50
			నర్సరావుపేట 3 -50

13 మిర్చి	**దేశవాళీరకము**	**జి 2 రకం**	**చర్లరకము**
గుంటూరులో	రు. 200-00	180-00	రు 210-00
కడపలో	149-96	—	—

14. కొబ్బరికాయలు	**వెయ్యింటిధరలు**	**పాతవి**	**కొత్తవి**
రాజమండ్రిలో		—	180-00
పాలకొల్లులో		—	155-00

15 ప్రత్తి	గుంటూరులో	—	ఆదోనిలో ఫారం —
			లక్ష్మి 296-00

కిళ్లీలకు, తాంబూలములకు

రూచి

సుగంధ ద్రవ్యసముదాయము.
కిళ్ళీకొట్లలో వాడబడుచున్నది.
వానాకాని టిక్కు, విజయవాడ - 2

డాక్టర్ వృత్తి చేయండి

ఇంటిలో విరామంగా కూర్చొని వుండే వ్యక్తుడు పోస్టల్ కోర్సు ద్వారా హోమియోపతి నేర్చుకొని, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి ప్రాస్పెక్టస్ ఉచితము.
వివరములకు వెంటనే వ్రాయండి
INDIAN HOMOEOPATHIC COLLEGE
(A. P) JULLUNDURCITY.

ఎక్కువ గాలి... ...తక్కువ కరెంటు

ఖర్చు

ఒకటో తేదీనైన విడుదలగా వచ్చేలా తిరిగి నడుపబడిన గణేశ్ రిజైన్ పంకాలు ఏమి కాలతేమంతా ఏళ్ల తరబడి పనిచేస్తాయి 36", 48", 56". మరియు 60" సైజులలో లభించే సౌగన్నైన గణేశ్ రిజైన్ పంకాలు దీర్ఘమైన కాలపరిమితి, దూర మార్గమైన రిజైను మరియు అందమైన పనిపని కలవి. వీటి లక్షణాలను అవధ్యం ఎంతో మంచివి!

గణేశ్
డిలైట్ పంకాలు
గణేశ్ స్టోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్
14/60, కుమరన్ రోడ్, మా 6 ఫోన్-15
బ్రాంచి ఆఫీసు:
నెం 2 తంబుచెట్టివీధి, మద్రాసు-1
ఫోన్ నెం 21680
IWFGF2201 TB

మీ ఇంట్లో దుస్తులూ మొదలయిన వాటి-కన్నింటికీ ఉపయోగించండి టినోపాల్

కొనండి టినోపాల్ తెల్లని దుస్తులను అన్నిటికన్న తెల్లగా చేయును

మీకు సొగసైన శిరోజాలను సమకూర్చేది అదృష్టం కాదు

'అది అదృష్టంకాదు, గాని 'శేషపోషణ' (హెర్ కేర్) క్రియను రిపేది అనితెలిపైన పనితనమును శిరోజాలు సొగసుగావుండుటలో రహస్యం ఎమంటే, మీ శిరోజాలవల్ల ఎంతో శ్రద్ధవహించుటయే అవని మీకోసంక్లేష చేస్తుంది. క్లేష్టయందున్న తిరిగి పుష్టికరమైనట్టి పోషించేపదార్థములు మీ శిరోజముక్కలంటాలోతుగావెళ్ళుట పోయి వాటిని పట్టునంటే మిక్కగాను, మెరయుచూ విజంగా సొగసుగాను వుండునట్లు చేయును. వాస్తవంగా, దివ్యమైన పరిమళంగల క్లేష మీ శిరోజాలకు వర్షప్రసాదం

కేష

హోల్ ఏజెంట్లు మరియు ఎగుమతి దారులు:
ఎమ్. ఎమ్. అంకర్ వాలా, అహమదాబాద్-1.
ఏజెంట్లు:
పి. వరోత్తమ్ అండ్ కో, కొచ్చిన్-2

ఏజెంట్లు: మెస్సర్సు. గుండు అక్కిరాజు & సన్సు, భీమవరం

సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు), కొత్తగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కొత్తగడ్డ రాజగోపాలరావు. స్వతంత్ర ఆంధ్రప్రెస్సు, విజయవాడ - 4.